# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 | సంచిక : 126 | పేజీలు : 08, వెల రూ. 5రూ/ | సోమవారం- 12 - మే - 2025


- పార్లమెంటు సమావేశానికి రాహుల్ గాంధీ, ఖర్గే డిమాండ్
- ప్రధాని మోదీకి వేర్వేరుగా లేఖలు రాసిన రాహుల్, ఖర్గే
- భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు తక్షణమే
- "ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్,
- భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల నుంచి వెలువడిన కాల్పుల విరమణ ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు

## భారత్-పాక్
# కాల్పుల విరమణ


వివరాలు 2లో..

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తాజాగా భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరుగా ప్రధానికి లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన మరుసటి రోజే విపక్ష నేతలు ఈ డిమాండ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మొదటగా ప్రకటించారు అనే అంశాన్ని రాహుల్ తన లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్,

## ఆ ప్రాజెక్టుపై కాంగ్రెస్
# తప్పుడు ప్రచారం చేస్తోంది

**నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యమేలుతుందని మాజీ మంత్రి.**

- ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుందని అన్నారు.
- అబద్ధాలే ఆధారంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,
- అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆగ్రహించారు.
- అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు.



హైదరాబాద్: సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సీరియస్ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నా కాంగ్రెస్ మాత్రం తెలంగాణ ప్రజలను తప్పుడు ప్రచారంతో మభ్యపెడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.

### పనులు మావి.. ఫోజులు మీవా..!

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. "ప్రభుత్వం నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ దగ్గర ఫోటోలకు పోజులిచ్చి, అదే ప్రాజెక్టుపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు ఇవ్వడం మా తపన, ఫోటోలకు పోజులివ్వడం మీ ఘనత.

## ఉగ్రవాదులను భారత్‌కు అప్పగిస్తేనే చర్చలు..
# ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

**"మనం కొత్త సాధారణ స్థితిలో ఉన్నాం, ప్రపంచం దీనిని అంగీకరించాలి.**

- పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎలా ఎదుర్కోవాలనే అంశంపైనే మాత్రమే చర్చలు జరుగుతాయని
- కాల్పుల విరమణ దిశగా పాకిస్థాన్‌ను ఒప్పించేదుకు తాము సిద్ధమని జేడీ వాన్స్ మోదీకి
- "కాశ్మీర్ విషయంలో మాకు చాలా స్పష్టమైన వైఖరి ఉంది,



ఢిల్లీ: పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించే ఒప్పందంపై జరిగిన చర్చ సందర్భంగా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో మాట్లాడారు. పొరుగు దేశంతో చర్చించాల్సిన ఏకైక విషయం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) తిరిగి రావడం మాత్రమే అని

## వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి
# రూ.50 లక్షల ఆర్థిక సాయం: పవన్ కల్యాణ్

**వ్యక్తిగతంగా రూ.25 లక్షల సాయం చేస్తానని పవన్ కల్యాణ్? హామీ**

- వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.50 లక్షల ఆర్థిక సాయం
- మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
- ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పాలని ప్రజలు కోరుకున్నారని,
- మురళీ కుటుంబానికి ఎలాంటి సాయం కావాలన్నా 3 పార్టీలు సిద్ధంగా ఉంటాయని భరోసా ఇచ్చారు.



అమరావతి : దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. మురళీనాయక్‌కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సవిత, అనగాని, సత్యకుమార్, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు నివాళులు అర్పించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు వెళ్లి మురళీనాయక్ భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. మురళీనాయక్ తల్లిదండ్రులను పవన్ కల్యాణ్?, లోకేశ్ ఓదార్చారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ముగిసిన మురళీ నాయక్ అంత్యక్రియలు..
# స్పందించిన సీఎం చంద్రబాబు..

- పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్
- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి.
- ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకారంగా దాయాది దేశం పాకిస్థాన్ సైన్యం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది.
- 300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం. అదే విధంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు.
- అమర వీరుడు మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇస్తాం.






అమరావతి, మే 11: దేశ సరిహద్దుల్లో వీర మరణం పొందిన ధీర జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు సత్యసాయి జిల్లాలోని కళ్లితండాలో ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. వీర జవాన్ మురళీ నాయక్‌కు అంతిమ వీడ్కోలు పలుకుతున్నాను. ఒక్కగానొక్క కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల శోకంతో నా గుండె బరువెక్కింది. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. అమర వీరుడు మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇస్తాం. 5 ఎకరాల సాగుభూమితో పాటు... 300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం. అదే విధంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం. మురళీ నాయక్ నేడు మన మధ్య లేకపోయినా.... ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎప్పుడూ స్ఫూర్తి రగిలిస్తునే ఉంటుందని తెలుపుతూ నివాళి ఘటిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇక ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ గారి భౌతికకాయానికి అశ్రునివాళులు అర్పించాను. వారి కుటుంబానికి మిగతా..2లో

## అత్యంత శక్తిమంతమైన అణుబాంబు
# ఏ దేశం వద్ద ఉందో తెలుసా



- ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన అణుబాంబు రష్యా వద్ద ఉంది.
- మే 12న ఇరు దేశాల మధ్య జరిగే చర్చలపై అందరి దృష్టి నెలకొంది.
- ప్రపంచంలోని 80 శాతం అణ్వాయుధాలు ఈ రెండు దేశాల వద్దే ఉన్నాయి.
- దీన్ని జార్ బాంబా అని అంటారు. ఈ అణుబాంబు గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

ఢిల్లీ: భారత్ పాక్ మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉంది. దీంతో, సరిహద్దు జిల్లాలోని ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. మూడు రోజుల డ్రోన్లు, ఆర్టిలరీ షెల్లింగ్ నుంచి కాస్త తెరిపిన పడ్డారు. అయితే, పరిస్థితి ఇప్పటికీ సీరియస్‌గా ఉందని పరిశీలకులు అంటున్నారు.

## ముగిసిన మురళీ నాయక్ అంత్యక్రియలు..

# స్పందించిన సీఎం చంద్రబాబు..

నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం ఇచ్చే ప్రయత్నం చేశాను. అగ్నివీర్ మురళీ నాయక్ ఋణం తీరనిది.జైహింద్ అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ - పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకారంగా దాయాది దేశం పాకిస్థాన్ సైన్యం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. ఆ క్రమంలో క్షిపణులు, డ్రోనులను భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలే లక్ష్యంగా ప్రయోగించింది. వీటిని భారత్ సైనిక బలగాలు ఎక్కడికక్కడ కూల్చేశాయి. అయితే జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీ నాయక్ మరణించారు. ఆతడి మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. మురళీ నాయక్ మృతి పట్ల వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక మురళీ నాయక్ కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియాతోపాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే 300 గజాల భూమి సైతం ఆ కుటుంబానికి ఇస్తామని ప్రభుత్వం వెల్లడించింది. మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. అతడి పార్థివ దేహాన్ని మంత్రి లోకేశ్ మోశారు.

## వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి

# రూ.50 లక్షల ఆర్థిక సాయం: పవన్ కల్యాణ్

వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.50 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పవన్ కల్యాణ్? ప్రకటించారు. అదేవిధంగా మురళీ కుటుంబానికి ఐదెకరాలు, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించినట్లు పవన్ తెలిపారు. రూ.25 లక్షల వ్యక్తిగత సాయం: మురళీనాయక్ కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని పవన్ హామీ ఇచ్చారు. మురళీ కుటుంబానికి ఎలాంటి సాయం కావాలన్నా 3 పార్టీలు సిద్ధంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అతని కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్?పై పవన్ మండిపడ్డారు. పాకిస్థాన్ అమాయకులను పొట్టన పెట్టుకుంటోందని, కాల్పుల విరమణ అవగాహన తర్వాత కూడా ఉల్లంఘించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదం భారత్‌కు ఇబ్బందిగా మారిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పాలని ప్రజలు కోరుకున్నారని, ఉగ్రవాదానికి ముగింపు పలకాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు: చిన్న వయసులో మురళీనాయక్ మృతి బాధాకరమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సైన్యంలో చేరాలని మురళీ చిన్నప్పటి నుంచి ఆసక్తి చూపేవారని, దేశం కోసం పోరాడుతానని తరచూ చెప్పేవారని తెలిపారు. భారత్ జెండా కప్పుకుని చనిపోతానని మురళీనాయక్ చెప్పేవారని పేర్కొన్నారు. మురళీ కుటుంబానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయంతో పాటు స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు లోకేశ్ వెల్లడించారు. జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయించామని లోకేశ్ చెప్పారు.

## అత్యంత శక్తిమంతమైన

# అణుబాంబు ఏ దేశం వద్ద ఉందో తెలుసా

మే 12న ఇరు దేశాల మధ్య జరిగే చర్చలపై అందరి దృష్టి నెలకొంది. సంప్రదాయిక యుద్ధం మొదలై చివరకు అణు యుద్ధం వరకూ వెళితే ఎలా అని ఆందోళన చెందుతున్నారు. భారత్, పాక్ అణు లెక్కల గురించి దాదాపుగా అందరికీ తెలిసిందే. అయితే, అత్యధిక అణ్వాయుధాలున్న దేశాల్లో రష్యా టాప్‌లో ఉంది. రష్యా వద్ద 5449 అణువార్ హెడ్స్ ఉన్నట్టు సమాచారం. ఆ తరువాతి స్థానంలో ఉన్న అమెరికా వద్ద 5277 అణువార్ హెడ్స్ ఉన్నాయి. ప్రపంచంలోని 80 శాతం అణ్వాయుధాలు ఈ రెండు దేశాల వద్దే ఉన్నాయి. మూడో స్థానంలో ఉన్న చైనా వద్ద 600 అణుబాంబులు, భారత్, పాక్ వద్ద వరుసగా 180, 170 వార్ హెడ్స్ ఉన్నాయి. అణ్వాయుధాల సంఖ్యా పరంగా టాప్‌లో ఉన్న రష్యా వద్ద ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన అణు బాంబు 'జార్ బాంబా' కూడా ఉంది. దీన్ని అప్పటి సోవియట్ యూనియన్ 1961లో అభివృద్ధి చేసింది. దీని సామర్థ్యం 58 మెగాటన్నుల టీఎన్‌టీతో సమానం. అంటే.. హిరోషిమా మీద అమెరికా ప్రయోగించిన అణుబాంబు కంటే 3800 రెట్లు ఎక్కువ. తొలుత దీన్ని 100 మెగాటన్నుల టీఎన్‌టీ సామర్థ్యంతో సిద్ధం చేయాలనుకున్నారు. అయితే, ఈ తీవ్రతను ఏ దేశం తట్టుకోలేదనే ఉద్దేశంతో ఇందులో సగం సామర్థ్యంలోనే జార్ బాంబాను రూపొందించారట. తొలి సారి దీన్ని పరీక్షించిన సందర్భంలో 35 కిలోమీటర్ల వైశాల్యం ఉన్న భారీ అగ్ని గోళంలా విస్ఫోటనం సంభవించింది. దట్టమైన పొగ 60 కిలోమీటర్ల ఎత్తు వరకూ పుట్టగొడుగు ఆకారంలో విస్తరించిందట. ఓ మహానగరంపై దీన్ని ప్రయోగిస్తే బాంబు పడిన ప్రాంతం నుంచి 35 కిలోమీటర్ల పరిధిలో అంతా భస్మమైపోతుంది. 100 కిలోమీటర్ల పరిధిలోని వారికి థర్డ్ డిగ్రీ కాలిన గాయాలు అవుతాయి. వందల కిలోమీటర్ల దూరంలోని భవనాల కిటికీ అద్దాలు కూడా విస్ఫోటనం తీవ్రతకు పగిలిపోతాయి. అయితే, అణ్వాయుధ అభివృద్ధి, నిల్వలను నిషేధించేందుకు, ఉన్నవాటిని తగ్గించుకునేందుకు ప్రస్తుతం అనేక అంతర్జాతీయ ఒప్పందాలు అమల్లో ఉన్నాయి.

# భారత్-పాక్ కాల్పుల విరమణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను పునరుద్ఘాటిస్తున్నాను. ప్రజలు, వారి ప్రతినిధులు ఈ విషయాలపై చర్చించడం చాలా ముఖ్యం. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో మనందరి సామూహిక సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. ఈ డిమాండ్‌ను మీరు తీవ్రంగా, వేగంగా పరిశీలిస్తారని విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. అటు, తాను గత ఏప్రిల్ 28న కూడా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని మల్లికార్జున ఖర్గే తన లేఖలో గుర్తు చేశారు. "తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డీసీ నుంచి, ఆ తర్వాత భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల నుంచి వెలువడిన కాల్పుల విరమణ ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నేత ఇప్పటికే మీకు తెలియజేశారు. రాజ్యసభ ప్రతిపక్ష నేతగా నేను ఈ అభ్యర్థనకు మద్దతు ఇస్తున్నాను. మీరు అంగీకరిస్తారని నమ్ముతున్నాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఇదిలావుండగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించడం గమనార్హం. "అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇరు దేశాలు విజ్ఞత ప్రదర్శించినందుకు అభినందనలు" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఇరు దేశాల నాయకత్వాలను అభినందించారు. అయితే కాల్పుల విరమణ ప్రకటనల్లో భారత్ ఎక్కడా ట్రంప్ పేరును గానీ, అమెరికాను గానీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

# పచ్చని అడవుల్లో రక్తపాతాన్ని ఆపండి!

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఛత్తీస్‌గఢ్ సహా ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్న రక్తపాతాన్ని ఆపేందుకు కృషిచేయాలని, శాంతి చర్చలకు నేతృత్వం వహించాలని,తద్వారా ఆదివాసీలపై జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని శాంతి చర్చల కో ఆర్డినేషన్ కమిటీ తరఫున ప్రొఫెసర్ హరగోపాల్, భారత్ బచావో నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్, సోషల్ యాక్టివిస్ట్ ప్రొఫెసర్ నందిని సుందర్, కో ఆర్డినేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రైట్స్ ఆర్గనైజేషన్స్ (సీడీఆర్వో) కాంతి చైతన్య తదితరులు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వం, టీపీసీసీ అధ్యక్షుడితో తొలుత ఈ విషయమై చర్చించాలని వారు కోరారు. ఆ లేఖలోని అంశాలు క్లుప్తంగా జాతీయ అత్యయిక పరిస్థితి తలెత్తిన నేపథ్యంలో మేము (శాంతి చర్చల కో ఆర్డినేషన్ కమిటీ) మీకు ఈ బహిరంగ లేఖ రాస్తున్నాం. సంక్లిష్టతలకు మారుపేరుగా మారిపోయిన, రాజకీయ సంక్షోభం లోతుగా పాతుకుపోయిన ఆదివాసీ వర్గాల మెజారిటీ ప్రాంతాలు బస్తర్ (ఛత్తీస్‌గఢ్), గడ్చిరోలి (మహారాష్ట్ర), పశ్చిమ సింగ్‌భూమ్‌లో (ఝార?ండ్) గత కొన్నేండ్లుగా సాయుధ ఆపరేషన్లు నాటకీయంగా ఊపందుకున్నాయి. మరీ ముఖ్యంగా 2024 జనవరి నుంచి ఈ ఆదివాసీ ప్రాంతా ల్లో మిలటరీ ఆపరేషన్లు ఎక్కువయ్యాయి. ఒక్క బస్తర్‌లోనే 400 మందికి పైగా పౌరులు మరణించారు. వీరిలో చాలామంది చిన్నారులు కూడా ఉన్నారు. దశాబ్దాలుగా ఆ ప్రాంతాల్లో కొనసాగుతున్న దోపిడీ, భూముల స్వాధీనం, ప్రజా సమస్యల పట్ల వ్యవస్థల నిర్లక్ష్యం తదితర కారణాల వల్ల ఈ విపత్కర పరిస్థితి తలెత్తింది. జాతీయ విధానానికి దిశానిర్దేశం చేసే అంతిమ రాజ్యాంగ బాధ్యత ప్రధానిపై ఉంటుంది. ఇప్పుడు ఒక ముఖ్యమైన రాజకీయ అవకాశం లభించింది. ప్రస్తుతం కొనసాగుతున్న సాయుధ ఆపరేషన్‌ను నిలిపివేయాలని, శాంతిచర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, కాల్పుల విరమణకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ.. ఇటీవల కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) పలుమార్లు బహిరంగంగా ప్రకటించింది. సాయుధ బలగాలు నేరుగా దాడికి పాల్పడితే తప్ప.. ఎలాంటి చర్యలకు దిగొద్దని తన క్యాడర్‌కు మావోయిస్టు పార్టీ ఆదేశించినట్టు 2025 ఏప్రిల్ 22న ఓ యూట్యూబ్ చానల్‌లో అప్‌లోడ్ చేసిన వీడియోలో సీనియర్ మావోయిస్టు నాయకుడు రూపేశ్ స్పష్టంగా చెప్పారు. ఏకపక్ష కాల్పుల విరమణను ఈ ప్రకటన తెలియజేస్తున్నది. షరతులు లేని చర్చలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, సైనిక కార్యకలాపాలను తీవ్రతరం చేయడం విరుద్ధమైన సందేశాన్ని పంపుతున్నది. మావోయిస్టులు శాంతి కోసం స్పష్టమైన ప్రకటనలు చేసినప్పటికీ, అటువంటి చర్యలను కొనసాగించడం వల్ల చర్చలు ప్రారంభం కాకముందే ముగిసే ప్రమాదం ఉంది. కాల్పుల విరమణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని మేము మిమ్మల్ని,మీ పార్టీని కోరుతున్నాం. సాయుధ బలగాలను ఉపయోగించడాన్ని నిలువరించడం, శాంతిచర్చలు ప్రారంభించేందుకు ఇప్పుడు ఒక రాజకీయ నిర్ణయం అవసరం. మీరు ఈ అంశాన్ని ఇండియా కూటమిలోని అన్ని ప్రతిపక్ష పార్టీల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాల ద్వారా ఈ సంఘర్షణను పరిష్కరించడానికి ఏదైనా సూత్రప్రాయమైన, ప్రజాస్వామ్య ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాం. ఈ నేపథ్యంలో ఆదివాసీ ప్రాంతాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని సైనిక కార్యకలాపాలను కేంద్రప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని, స్థానిక ఆదివాసీలతో కూడిన శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని మేము మిమ్మల్ని కోరుతున్నాం. ఈ క్రమలో మేము కొన్ని డిమాండ్లను ప్రతిపాదిస్తున్నాం.

## ఉగ్రవాదులను భారత్‌కు అప్పగిస్తేనే చర్చలు..

# ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. అలాగే పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎలా ఎదుర్కోవాలనే అంశంపైనే మాత్రమే చర్చలు జరుగుతాయని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోన్ చేశారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై సుదీర్ఘంగా చర్చించారు. కాల్పుల విరమణ దిశగా పాకిస్థాన్‌ను ఒప్పించేందుకు తాము సిద్ధమని జేడీ వాన్స్ మోదీకి వివరించారు. దీనికి మోదీ ప్రతిస్పందనగా.. మరోసారి నిబంధనలు ఉల్లంఘించి పాక్ కాల్పులు జరిపితే.. తాము మౌనంగా ఉండబోమని.. ధీటుగా బదులిస్తామని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. "కాశ్మీర్ విషయంలో మాకు చాలా స్పష్టమైన వైఖరి ఉంది, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ తిరిగి రావడం అనే ఒకే ఒక విషయం మిగిలి ఉంది. ఇంకేమీ మాట్లాడటం లేదు. అలాగే ఉగ్రవాదులను అప్పగించడం గురించి వారు మాట్లాడితే, మనం మాట్లాడుకోవచ్చు. నాకు వేరే ఏ అంశం ఉద్దేశం లేదు" అని ప్రధాని మోదీ, జేడీ వాన్స్‌తో చెప్పినట్లు సమాచారం. ఈ అంశంపై భారతదేశం ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. "మేము ఎవరూ మధ్యవర్తిత్వం వహించాలని కోరుకోవడం లేదు. మాకు ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరం లేదు" అని ఆయన చెప్పినట్లు సమాచారం. రెండు దాయాది దేశాల మధ్య



పెరుగుతున్న ఉద్రిక్తతలను ప్రత్యక్షంగా ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ దాడులు జరిగిన అదే రాత్రి, భారతదేశం పాకిస్తాన్ అంతటా 26 స్థావరాలపై దాడులు చేసి ప్రతీకారం తీర్చుకుంది. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢ సంకల్పాన్ని ప్రదర్శించింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, రెండు దేశాలు ఒకదానికొకటి సైనిక కదలికలను నిశితంగా పరిశీలిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. అంతర్జాతీయ సమాజానికి, పాకిస్తాన్‌కు ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారు. భారతదేశం సరిహద్దు దాడులను సహించదని, అలాంటి ఏవైనా చర్యలను అధిక శక్తితో ఎదుర్కొంటామని ప్రదాని మోదీ వెల్లడించారు. ఈ పరిణామం, సరిహద్దు ఉగ్రవాదం, రెచ్చగొట్టే చర్యలను ఎదుర్కోవడంలో భారతదేశ విధానం మరింత చురుకైన, నిర్ణయాత్మక వ్యూహానికి మారిందని, దాని జాతీయ భద్రత విషయంలో రాజీకి అవకాశం లేదని సూచిస్తుంది. ఆపరేషన్ సిందూర్ ముగియలేదని ప్రధాని మోదీ మరోసారి స్పష్టం చేశారు. "మనం కొత్త సాధారణ స్థితిలో ఉన్నాం, ప్రపంచం దీనిని అంగీకరించాలి. పాకిస్తాన్ దీనిని అంగీకరించాలి, ఇది యథావిధిగా వ్యాపారం కాదు" అని మోదీ అన్నారు. పాకిస్తాన్ కాల్పులు జరిపితే, భారత్ మిస్సైల్స్‌తో దాడి చేస్తుందని భారత ప్రధానమంత్రి మోదీ గట్టి సందేశం ఇచ్చారు. మళ్లీ పాక్ కాల్పులకు తెగబడితే.. ధీటుగా స్పందించాలని భారత ఆర్మీని ప్రదాని మోదీ ఆదేశించారు. అటు నుంచి గోలీ మన దేశంలోకి వస్తే.. ఇటు నుంచి మిస్సైల్స్‌ను వదలండి అని ఆదేశించారు.

# ఆ ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది : మాజీ మంత్రి ఫైర్..

మొదటి పేజి తరువాయి

మీ పాలనలో ఎడారిగా మారిన తెలంగాణ నేలని మా పాలనలో సస్యశ్యామలం చేశాం. తెలంగాణకు 50 ఏళ్లపాటు కాంగ్రెస్ పాలన సాగునీటిలో అన్యాయం చేస్తే.. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగునీటి రంగంలో విజయ బావుటా ఎగరవేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞంలో ధనదాహంతో కళ్లు మూసుకుని తెలంగాణ రైతులను అన్యాయం చేశారు. ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని ఆంధ్రాకు తాకట్టుపెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందనే విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రతీ అంశంపై బీఆర్ఎస్ పాలనపై దుమ్మెత్తి పోయడం కాదు.. మిగిలిపోయిన ప్రాజెక్టు పనులను ఇప్పటికైనా చిత్తశుద్ధితో పూర్తి చేయాలని నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరుతున్నా.

### అబద్ధాలు రాజ్యమేలుతాయి..

నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యమేలుతుంది. ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుంది. అబద్ధాలే ఆధారంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది. నిజం మౌనంగా ఉంటే, అసత్యమే నిజమని నమ్మే పరిస్థితి ఏర్పడుతుంది. కావున కాంగ్రెస్ చెబుతున్న ప్రతి అబద్ధానికి ఆధారాలతో సహా నిజాన్ని ప్రజల ముందుంచడం బాధ్యతగా భావిస్తున్నాం. 2018 అక్టోబర్ 30న డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(%ఞూ=%)ని బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి అందజేసింది. 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే 113.795 టీఎంసీల నీళ్లు ప్రతిపాదిత సీతారామ ప్రాజెక్టుకు అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ హైడ్రాలజీ విభాగం నిర్ధారించింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 70.4టీఎంసీల నీటిని వినియోగించి 6.74లక్షల ఎకరాలకు సాగు నీటిని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఇవ్వొచ్చని, తాగునీటితోపాటు పారిశ్రామిక అవసరాలకు వాడుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం 2021లోనే నిర్ధారించింది.

### నీటి దోపిడీ జరుగుతోంది..!

ఇంత స్పష్టంగా సెంట్రల్ వాటర్ కమిషన్, హైడ్రాలజీ అనుమతులు ఉన్న సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని, ప్రాజెక్టుకు అనుమతులు లేవని మాట్లాడడం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు



ప్రచారాలకు పరాకాష్ట. రాష్ట్ర ప్రయోజనాలను తమ సొంత రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే కాంగ్రెస్ నాయకులు.. బీఆర్ఎస్ పార్టీ గురించి, కేసీఆర్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం. కృష్ణా నదిలో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను పూర్తిగా వినియోగించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆంధ్ర పాలకులు గోదావరిలో నీటి దోపిడీకి పాల్పడుతుంటే, అడ్డుకునే సత్తా కాంగ్రెస్‌కు లేదు. ఏడాదిన్నర పాలనలో కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేని కాంగ్రెస్ నేతలు.. బీఆర్ఎస్ సాధించిన సాగునీటి విజయాలను తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నీటి దోపిడీని అడ్డుకోకుండా పదవుల కోసం పెదవులు మూసుకున్న హస్తం నేతలు, ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని అప్పనంగా కిందకు వదులుతూ రాష్ట్ర ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారు.

### అవి చేసింది మీరే కదా?


అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుందనే భ్రమలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చేసిన అన్యాయాలు మరిచిపోయారా?. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ వంటి ప్రాజెక్టులు తెలంగాణకు నష్టం కలిగించి ఆంధ్రాకు లాభం చేకూర్చేలా చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే కాదా?. ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ హెడ్ వర్క్ ఆంధ్రాలో పెట్టి, శాశ్వతంగా తాళం వేసింది మీరే కదా?. రాజీవ్ సాగర్ పైప్‌లైన్ కిన్నెరసాని వన్యప్రాణి కేంద్రం గుండా వేసి అనుమతులు రాకుండా చేసింది మీరు కాదా?. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగాని తనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరవు వచ్చింది. రైతులను ఆదుకునేందుకు గోదావరి జలాలే ఏకైక మార్గమని ముందుగానే గ్రహించిన కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని రూపొందించారు. మీరు సృష్టించిన అంతర్రాష్ట్ర సమస్యలు, అటవీ అనుమతుల ఇబ్బందులను అధిగమించేందుకు కేసీఆర్ సమీకృత సీతారామ ప్రాజెక్టును రూపకల్పన చేశారు.

### 90 శాతం పనులు చేశాం..

ఈ పథకం ద్వారా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల్లో ప్రతిపాదించిన 3.33 లక్షల ఎకరాల ఆయకట్టుతోపాటు అదనంగా మరో 3.41 లక్షల ఎకరాలకు నీరందించారు. నిల్వ సామర్థ్యాన్ని 1.2 టీఎంసీల నుంచి 10 టీఎంసీలకి పెంచి రూ.7,967 కోట్లతో పనులు ప్రారంభించారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తుంటే రాజకీయ భవిష్యత్తు ఉండదన్న అక్కసుతో కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. గతంలో మీరే చేపట్టిన రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్‌తో పోలిస్తే సమీకృత సీతారామ ప్రాజెక్టులో నీటి కేటాయింపు 33 టీఎంసీ నుంచి 70.40 టీఎంసీకి పెరిగింది. పైప్‌లైన్ పొడవు 77 కి.మీ. నుంచి 8.56 కి.మీ.కు తగ్గింది. ఆయకట్టు 3.33 లక్షల నుంచి 6.74 లక్షల ఎకరాలకు పెరిగింది. అంతర్రాష్ట్ర సమస్యలు, అటవీ అనుమతుల సమస్యలు లేవు. అటువంటి ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలే నాడు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసి పనులు నిలిపివేశారు. పర్యావరణ అనుమతులు రావడానికీ అడ్డుపడ్డారు. కేంద్రం ఆటంకాలు, కాంగ్రెస్ కుట్రలను ఛేదించి 90 శాతం పనులను పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఆ పాజెక్టుకు అనుమతులు లేవంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడడం అవగాహన రాహిత్యమే. టీఏసీ తప్ప అన్ని అనుమతులు పూర్తి చేశాం. అధికారులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకోవాలని మంత్రికి సూచిస్తున్నామని" అన్నారు.

# విరమణ సరే, విధానం సంగతి!

భారత్ %-% పాకిస్తాన్‌ల మధ్య వివాదాలన్నీ ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలనేది చాలా కాలంగా భారత్ అనుసరిస్తున్న స్థిరమైన విధానం. కశ్మీర్ అంశాన్ని తొలి రోజుల్లో ఐక్యరాజ్యసమితి వద్దకు తీసుకుపోవడం వలన నష్టం జరిగిందనే అభిప్రాయం ఇండియాకు ఏర్పడింది. పాక్, భారత్‌ల మధ్య రెండు కీలకమైన ఒప్పందాలున్నాయి. 1972 నాటి సిమ్లా ఒప్పందం, 1999లో ప్రకటించిన లాహోర్ డిక్లరేషన్. రెండు దేశాల నడుమ ఏ వివాదం తలెత్తినా ఈ రెండు ఒప్పందాల పరిధిలో, ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ చాలా కాలంగా దృఢమైన వైఖరితో ఉండేది. మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని భారత్ ఏనాడూ అంగీకరించలేదు. ఇందుకు భిన్నంగా రెండు దేశాల వివాదంలో ఇప్పుడు మూడో పక్షం తలదూర్చిందా? కాల్పుల విరమణకు భారత్, పాకిస్తాన్ దేశాలు అంగీకరించాయనీ, ఇది వెంటనే అమల్లోకి వస్తుందనీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా సాయంత్రం 5.30కి ప్రకటించారు. అమెరికా మధ్య వర్తిత్వం వహించి, రాత్రంతా చర్చలు జరిపిన ఫలితంగా ఈ ఒప్పందం సాధ్యమైందని కూడా ఆయన వెల్లడించారు. కామన్ సెన్స్‌నూ, తెలివిడినీ ఉపయోగించినందుకు రెండు దేశాలనూ ఆయన అభినందించారు. ఆ తర్వాత అరగంటకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాతో మాట్లాడారు. కాల్పుల విరమణకు రెండు దేశాలూ అంగీకరించాయని ఆయన ధ్రువీకరించారు. సాయంత్రం ఐదు గంటలకే అమల్లోకి వచ్చినట్టు చెప్పారు. అయితే ఆయన ట్రంప్ ట్వీట్ ప్రస్తావన గానీ, అమెరికా మధ్యవర్తిత్వం గురించి గానీ మాట్లాడలేదు. ఈరోజు మధ్యాహ్నం 3:30కు పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో), ఇండియా డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ప్రతిపాదించారు. ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని మిస్రీ చెప్పారు. మూడో పక్షం జోక్యం లేకుండానే ఇరు దేశాలూ ఒప్పందానికి వచ్చాయనే విధంగానే ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత ట్వీట్ చేసిన విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంగానే దీన్ని అభివర్ణించారు. రేపు సోమవారం నాడు రెండు దేశాల మధ్య చర్చలు జరగబోతు న్నాయని అధికారిక ప్రకటన వెలువడింది. రెండు దేశాల డీజీఎంవోలు మాట్లాడుకోవడానికి ముందు నుంచే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో రెండు దేశాల ముఖ్య నేతలతో మాట్లాడుతున్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా నిర్వహించిన పాత్రేమిటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఉద్రిక్తతల సడలింపునకు కాల్పులు విరమణ పాటించాలని స్నేహపూర్వక సలహా మాత్రమే రెండు దేశాలకు ఇచ్చిందా? లేక చర్చల ప్రాతిపదికను తయారు చేసే మధ్యవర్తిత్వ పాత్ర పోషించిందా? ఒకవేళ




మధ్యవర్తిగానే చర్చల ప్రాతిపదికను కూడా సిద్ధం చేసి ఉంటే దక్షిణాసియా భౌగోళిక రాజకీయాల్లో ఒక కీలకమైన మార్పు వచ్చినట్టే భావించా యుద్ధం అమానుషమై నది. అనాగరికమైనది. యుద్ధం కారణంగా దేశాలు, ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. యుద్ధ ప్రమాదాన్ని నివారించడం వివేకవంతమైన చర్యే! కాల్పుల విరమణ ఆహ్వానించదగ్గదే! అయితే ఈ విరమణ వల్ల దేశం సాధించేది ఏమిటి? పోగొట్టుకునేదేమిటనే విశ్లేషణ కూడా అవసరం. యుద్ధం భారత్ ప్రారంభించలేదు. ఉగ్రవాదాన్ని ప్రయోగించి పాకిస్తానే కయ్యానికి కాలు దువ్వింది. బదులుగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాల మీద మాత్రమే భారత్ దాడులు చేసింది. నూరు శాతం కచ్చితత్వంతో చేసిన ఈ దాడులు పదును దేలిన భారత రణ వ్యూహానికీ, అద్భుతమైన సైనిక పాటవానికీ అద్దం పట్టాయి. భారత దాడులకు పాక్ నివ్వెరపోయింది. అధీన రేఖ వెంబడి విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. జనావాసాలను టార్గెట్‌గా చేసుకొని దాడులకు దిగింది. ప్రాణనష్టం, ఆస్తి నష్టం భారీగానే జరిగినట్టు కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా అంగీకరించారు. మిగిలిన సరిహద్దు రాష్ట్రాల కంటే జమ్మూకశ్మీర్ ఈ దారుణాన్ని ఎక్కువగా భరించవలసి వచ్చింది. పసిపిల్లలతో సహా సాధారణ ప్రజలను బలి తీసుకుంటున్న మహమ్మారి యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని కశ్మీర్ ప్రతిపక్ష నేత మెహబూబా ముఫ్తీ కన్నీళ్ళతో వేడుకున్నారు. యుద్ధాలను వేగిరపడి ప్రారంభించడం కాకుండా పూర్తి ప్రణాళికను రచించుకొని మొదలుపెట్టాలనీ, వీలైనంత వేగంగా ముగించాలనీ, శత్రువు ప్రతిఘటనా శక్తిని దెబ్బకొట్టి పోరాడకుండానే యుద్ధాలను గెలిచే మార్గాలను అన్వేషించాలనీ సన్‌షూ తన యుద్ధతంత్ర గ్రంథమైన 'ఆర్ట్ ఆఫ్ వార్'లో చెబుతాడు. ఈ నాలుగు రోజుల భారత దాడుల్లో సన్‌షూ చెప్పిన 'ఆర్ట్ ఆఫ్ వార్' కనిపించింది. ఉగ్రవాద స్థావరాలపై గురి తప్పకుండా, సరిహద్దులు దాటకుండా దాడి చేయడం, పలువురిని మట్టు పెట్టడంతోనే భారత్ సగం యుద్ధాన్ని గెలిచింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేయడం, ఎనిమిది కీలకమైన ఎయిర్ బేస్‌లను దెబ్బతీయటం, బాలిస్టిక్ మిసైల్‌ను గాల్లోనే పేల్చేయడంతో పాకిస్తాన్ దాదాపుగా చేతు లెత్తేసింది. ఈ దశలోనే పాక్ నేతలు అమెరికా శరణు కోరి ఉంటారనీ, అవమానకరమైన ఓటమి నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేసి ఉంటారనీ అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా జోక్యం చేసుకున్న విషయం యథార్థం. అది ఏ మేరకు అన్నది తేలవలసి ఉన్నది. సాధారణ ప్రజలపై మారణ హోమం చేయడం తప్ప పాకిస్తాన్ సాధించిందేమీ లేదు. భారత్ సాధించిన ఈ వేగవంతమైన విజయం రేపు జరిగే చర్చల్లో ప్రభావవంతమైన పాత్రను పోషించాలి. భారత్ కోరుతున్న విధంగా ఉగ్ర హంతకులకు స్థావరం లేకుండా చేస్తామని అంగీకరించాలి. భారత్‌లో నేరాలకు పాల్పడిన ఉగ్రవాదులను అప్పగించడానికి అంగీకరించాలి. భారత కశ్మీర్‌లో వేలు పెట్టబోమని అంగీ కరించే విధంగా పాక్‌పై ఒత్తిడి తేవాలి. సింధూనదీ జలాల ఒప్పందం నిలిపివేత విషయంలో పునఃసమీక్షకు అంగీకరించరాదు. అప్పుడే ఇది విజేత షరతుల మేరకు జరిగే ద్వైపాక్షిక చర్చలుగా పరిగణించవలసి ఉంటుంది. లేకుంటే మధ్యవర్తిత్వాన్ని అంగీకరించబోమన్న చారిత్రక విధానానికి వీడ్కోలు పలికినట్లవుతుంది. ఈ మొత్తం వ్యవహారంలో కొసమెరుపు ఏమిటంటే... కాల్పుల విరమణ ప్రకటించిన మూడు గంటల తర్వాత సరిహద్దుల వెంబటి పాకిస్తాన్ ఆర్మీ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు వార్తలు వస్తున్నాయి. భారత భూభాగంపై కాల్పులు జరుపుతున్నాయి. ఇది పాకిస్తాన్ రాజకీయ నాయకత్వానికీ, ఆర్మీ నాయకత్వానికీ మధ్య సమన్వయ లోపమా? లేక రేపటి చర్చల్లో బేరమాడేందుకు తమ శక్తిని పెంచు కోవడానికి ఆ దేశం ఆడుతున్న నాటకమా? అదీ త్వరలోనే తేలుతుంది.

# సంపాదకీయం

## సుమతీ శతకంలో చేరని పద్యాలు

ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్ధంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990%-91, 1930-31, 1870-71, 1810-11, 1750-%51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%-% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి. ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య. కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సామున చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేడో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబు చ్చడం ఎలాంటిదంటే%-% ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం. కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పనునుచీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం. కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చచ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%-% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం. కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %-% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.

# అప్పన్న సన్నిధిలో అపచారం!



శ్రీమహావిష్ణువు వరాహ లక్ష్మీ నృసింహస్వామి రూపంలో వెలిశాడని లక్షలాదిమంది భక్తులు విశ్వ సించే సింహాచల క్షేత్రం గురించి తెలియని వారెవరూ లేరు. ఏటా గంధం అమావాస్య తర్వాత వచ్చే అక్షయ తృతీయనాడు ఎంతో వేడుకగా జరిగే చందనోత్సవం సందర్భంగా భక్తజనం పోటెత్తుతారు. భక్తుల విశ్వాసాలతో అంతగా ముడిపడి వుండే ఈ చందనోత్సవ సమయంలో చిన్న దుర్ఘటనైనా చోటుచేసుకున్న ఉదంతం ఆలయ చరిత్రలో లేదు. అలాంటిచోట కళు మూసుకుపోయిన పాలకుల సాక్షిగా అపచారం జరిగిపోయింది. కొత్తగా నిర్మించిన గోడ కూలి బుధవారం వేకువజామున ఏడు గురు భక్తులు మరణించటం అందరినీ కలచివేసింది. అసలు చందనోత్సవంనాడు అడుగడుగునా చోటుచేసుకున్న అరాచకం గమనిస్తేనే ఈ ప్రభుత్వానికి పవిత్రోత్సవాలపై భక్తిశ్రద్ధల మాటఅటుంచి ఏదైనా అనుకోనిది సంభవిస్తుందేమోనన్న భయం కూడా లేదని అందరికీ అర్థమైంది. వీఐపీ టిక్కెట్లు, పాస్‌లు పంచుకోవటానికి పెట్టిన శ్రద్ధలో వెయ్యోవంతైనా భక్తులకు సౌకర్యాల కల్పనలో, వారి భద్రతకు చర్యలు తీసుకోవటంలో లేవు. ప్రమాదాలు చెప్పి రావు. అందుకేముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. అంబులెన్స్‌లు, పారా మెడికల్ సిబ్బంది, ఎన్‌డీఆర్‌ఎఫ్‌బృందాలు అందుబాటులో ఉంచుతారు. కానీ విషాదం సంభవించిన క్షణాల్లో బాధితులది అరణ్య రోదనే అయింది. ప్రమాదంలో చిక్కుకున్నవారూ, ఇతరులూ ఆర్తనాదాలు చేస్తుండగా అరగంటకు అధికారులు వచ్చారు. ప్రయోజనం ఏముంది? 3.05 గంటలకు ప్రమాదం జరిగితే ఆ తర్వా తెప్పుడో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అడుగుపెట్టారు. ముందస్తు ఏర్పాట్లుంటే ఆ ఏడుగురూ... లేదా కనీసం వారిలో కొందరైనా ప్రాణాలతో బయటపడేవారు. వెనక్కి తిరిగిచూస్తే ఈ తరహా విషాద ఉదంతాలు ఆయన అధికారం వెలగబెట్టే సమయంలో ఎన్నో జరిగాయని తెలుస్తుంది. 2015లో రాజమహేంద్రవరంలో గోదావరి పుష్కరాల ప్రారంభంనాడే తీవ్ర తొక్కిసలాట జరిగి 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవటం ఎవరూ మరిచిపోలేరు. చిన్నపిల్లలూ, వృద్ధులూ తెల్లారుజామున 4 గంటలనుంచి స్నానాల కోసం నిరీక్షిస్తుండగా చంద్ర బాబు సకుటుంబ సమేతంగా ఉదయం 8.30కు స్నానాదికాలు ముగించుకుని నిష్క్రమించేవరకూ ఎవరినీ అనుమతించలేదు. తర్వాత హఠాత్తుగా స్నానఘట్టానికున్న ఏకైక ప్రవేశ ద్వారాన్ని తెరి చారు. తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకొని భక్తులు కన్నుమూశారు. కృష్ణా పుష్కరాల్లో సుందరీకరణ పేరిట వందల ఆలయాలను కూల్చి, వాటిల్లోని విగ్రహాలను చెత్తబండ్లలో తరలించటం కూడా బాబు హయాంలోని ముచ్చటే. మళ్లీ ఈ పదకొండు నెలల కాలంలో వరస విషాద ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యతాయుత స్థానంలో వున్నానన్న ఇంగితం కూడా లోపించి తిరుమల వేంకటేశుని లడ్డూ కల్తీ జరిగిందంటూ ఆయనే తప్పుడు ప్రచారాన్ని లంకించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ముందస్తు ఏర్పాట్ల వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆరుగురు భక్తులు మరణించారు. ఇక టీటీడీ గోశాలలో గోవుల మృతిఉదంతం సాధారణ భక్తుల ఊహకందనిది. అసలు అలాంటిదేమీ లేదని బాబు బుకాయించగా టీటీడీ చైర్మన్, ఈవోలు మృతిచెందిన గోవుల సంఖ్య గురించి తోచిన అంకెలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. దశాబ్దాలుగా హైందవ ధర్మానికీ, దాతృత్వానికీ ప్రతీకగా వున్న కాశీ నాయన ఆశ్రమాన్ని ఈ ప్రభుత్వమే స్వహస్తాలతో నేలమట్టం చేసింది. పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం క్షేత్రంలో ఇటీవల తాబేళ్లు చనిపోవటం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది. ఏమైంది ఈ సర్కారుకు? పగలూ, ప్రతీకారాలూ తీర్చుకోవటానికి పదకొండు నెలల సమయం చాల్లేదా? పాలనపై దృష్టి పెట్టేదెప్పుడు? అసలు చందనోత్సవం వంటి ముఖ్య ఘట్టం కోసం ప్రభుత్వపరంగా చేసిందేమిటి? ఇందుకోసం నియమించిన కమిటీలో మంత్రులకు లోటులేదు. అయిదుగురున్నారు. హైలెవెల్ కమిటీ అన్నారు. అందులో ఒక్కరంటే ఒక్కరికి కొత్తగా కట్టిన గోడ ఎలా వుంటుందో తెలియదు. ఎలాంటిచోట నిర్మించారో, దేంతో నిర్మించారో, నిర్మించి ఎన్నాళ్ల యిందో అంతకన్నా తెలియదు. చందనోత్సవంనాడు వాన పడటం అక్కడ రివాజని కూడా తెలిసి వుండదు. కొండధారలు, ఆకాశగంగ, మాడవీధుల్లో పడిన వర్షమంతా ఇప్పుడు ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలోని మెట్లపై నుంచి కిందకు పోతుందని తెలిసే గతంలోనే రిటైనింగ్ వాల్ నిర్మించారు. కానీ పునర్నిర్మాణం పేరిట పాత గోడను తొలగించి అత్యంత నాసిరకంగా నిర్మించిన పర్యవసానంగా ఘోరం జరిగిపోయింది. ఒకరిద్దరు పెద్దలతోపాటు బంగారు భవిష్యత్తుగల యువభక్తులు కూడా తప్పించుకునే మార్గం దొరక్క సజీవసమాధి అయ్యారు. కూలిన గోడ వెనకున్న గూడుపుఠాణీ కథే వేరు. సొంత మీడియా సైతం దాచలేని కంతలు అందులో ఎన్నెన్నో! మంత్రులు దీనికి బాధ్యత వహించాలి. కానీ, వర్షం మీదా, చిన్న ఉద్యోగుల మీదా దీనిని నెట్టివేసే ప్రయత్నం జరుగుతోంది. తీరి కూర్చుని ఇలాంటి వరస విషాద ఉదంతాలకు కారణమవుతున్న సర్కారుకు ఒక్కరోజైనా అధికారంలో కొనసాగే నైతికార్హత వుందా? లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిని, మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొని రెండ్రోజులైనా గడవకముందే ఆర్భాటంగా అమరావతి పునఃశంకుస్థాపన కార్యక్రమం జరిపారు. కానీ మరణించిన భక్తులస్మృతిలో ఒక్క నిమిషం మౌనం పాటించాలన్న స్పృహ, కనీసం నివాళులర్పించాలన్న ఇంగితం ఒక్కరికీ లేకపోయింది. ఇదే అసలైన విషాదం.

# పదునైన వ్యూహంతో...

## 'కంపతార సెట్లు// కొట్టి అమ్ముకొని కడుపు నింపుకునే// కాలమొచ్చినది



సేతానం ఏడుందిరా// తెలంగాణ సేలన్నీ బీల్లాయెరా..' అనే పాటను ప్రజా కవి, ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రాశారు. తెలంగాణ రాష్ట్రం రాకమునుపు ఈ పాటను ప్రతీ నోట విన్నం. స్వరాష్ట్రం వచ్చినంక ఎక్కడా వినపడలే ఈ పాట. కానీ, తెలంగాణ ప్రజలు మళ్లీ ఈ పాట పాడుకునే రోజులొచ్చాయి. 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల// నా తల్లి బందీ అయిపోతుందో కనిపించని కుట్రల..' ఉమ్మడి పాలనలో ఈ పాట ప్రజల్లోకి ఎంతమేర పోయిందో మనందరికెరుకే. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక పల్లెలు పచ్చగా కళకళలాడినయి. ఇప్పుడు ఆ పల్లెలే మళ్లీ కన్నీరు పెడుతున్నయి. నా పల్లె తల్లి బందీ అయిపోయి యడాది నర్థమైతున్నది. ఎవరి చేతుల బందీ కాకుండా పల్లె కన్నీరు లేకుండా ఉన్న 'రోజులు, దశాబ్ది కాలం' నేడు బందీ అయిపోయింది. 'అమ్మా తెలంగాణమా// ఆకలికేకలా గానమా// అమ్మ నీకు వందనాలమ్మా// కమ్మని ప్రేమ నీదమ్మా'.. ప్రజాకవి, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్న రాసి, పాడిన ఈ పాటను ప్రతి ఒక్కరూ విన్నారు. 'ఆకలికేకల గానాలున్నాయి, ఆపమని వందనాలు పెడుతున్న, మా మీద దయ చూప'మని కోరినందుకు ఉమ్మడి పాలకులు ఆయనపై కాల్పులు జరిపారు. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక ఆ ఆకలికేకల గానాలు ఆగిపోయినయి. 'పాలమూరులో కృష్ణమ్మ తల్లి// పాడుకున్నది ఆడుకున్నది// జూరాల వద్ద జూలలోగినది// శ్రీశైలం కొండలో శివతాండవం// సిందు లేసినది// కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు// గోదారమ్మ తెలంగాణను గోద్రాలు చేసి పోయిందమ్మా..' అంటూ తెలంగాణ సెలకలల్లో పంటకు గోదావరి నీళ్లివ్వలేదని, తెలంగాణలో పంటలు పండటం లేదని పాటల ద్వారా గద్దరన్న ధ్వజమెత్తారు. 'కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు' అంటూ కృష్ణా నది నీళ్లు గంటెడు కూడా తెలంగాణ పంటలకు పారుతలేవని ఆంధ్రా వలస పాలకుల పాలనను పాట రూపంలో నిరసించారు. తెలుగుగంగ పేరిట నాడు ఎన్టీ రామారావు తమిళనాడుకు నీళ్లిచ్చారే కానీ, తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని ఆంధ్రా పెత్తందారులను పాట ద్వారా ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లు ఇవ్వకపోగా.. రాజోలిబండ తూముల వద్ద పాలమూరుకు, కర్నూలుకు కత్తులు కట్టి కొట్లాట పెట్టింద్రు. తెలంగాణ వచ్చేవరకు పాలమూరు పొలాలు పాడుబడ్డ బీళ్లేనన్నది మనందరికీ ఎరుకే. పాలమూరులో పంట పండని పొలాలను చూసి, వలస బతుకులను చూసి, కరువు నేల కాలాన్ని చూసి.. 'నేనెట్లా బ్రతుకుదు కొడకా//కరువైన పాలమూరులోనా//కూలో నాలో చేసి కూడు గడుపుదమంటే//పని లేక పల్లెల్లో పాడుబడ్డ దాన్నైతి..' అని నేను కూడా నా కలానికి పనిచెప్పాను. కొడుకును తలుసుకుంటూ, తన బతుకును గుర్తుచేసుకుంటూ దుఃఖంతో చేతగాని తల్లి పడే ఆవేదన ఈ పాటలో కనబడుతుంది. 'చేతనైత లేదు ఓ కొడకా//ఇంట్ల శంభు నీళ్లు లేవు నా కొడకా// దూరంగా ఉన్న నీళ్లు తెచ్చుకోవడానికి నాకూ చేతనైత లేదు గొంతారి పోతుంది నేను సస్తనో బతుకుతనో రా కొడకా..' అంటుంది వలసపోయిన కొడుకును తలుసుకుంటూ ఆ తల్లి. 1998/99 మధ్యలో రాసుకున్న పాటలు. 'తెలంగాణ తెలంగాణ తెలంగాణమా// మా బాధలల్ల తెల్లారే రోజు ఏదమ్మా తిననీకే తిండి లేక తాగనీకే కన్నీరు లేక//తిండి నీరు రెండు లేక తిప్పలెన్నో పడుతున్న, బాధలతో తల్లాడిలే పల్లె చూడమ్మా//తల్లి తెలంగాణమా..' తెలంగాణ ప్రజల బాధలు ఏ రోజు తీరుతాయోనని, ఆ రోజు ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూసిన రోజులవి. 'ఓ.. వానమ్మ ఆకాశం పైన ఆగవా//నీకోసం మేము చూస్తున్నాం// పైనుంచి పడవమ్మ ప్రాణాలు ఏమి పోవు గాని// పైరు కన్నా ప్రాణం పోయి వానమ్మ //మా ప్రాణాలన్నా నిలపరాదే వానమ్మ//చెరువు కుంటలెండిపాయే// బాయి గుంతలు బంగా మాయే// చినుకు లేక నేల చిన్నపాయే వానమ్మ // పశులు పక్షులు గొంతులెండి గోస పడుతున్నాయి వానమ్మ..' అని నేను కూడా రాశాను. గోరటి వెంకన్న నోటి వెంట జాలువారిన నీటి పాటలు ఎన్నో. 'వాగు ఎండి పాయరో// పెద్దవాగు తాడి పేగు ఎండిపాయరో// గోదారి గోదారి ఓహెూ పారేటి గోదారి// చుట్టూ నీళ్లు ఉన్న చుక్క దొరకని ఎడారి మా భూమి// తెలంగాణ భూమి..' అని గోరటి వెంకన్న రాశారు. 'తలాపున పారుతుంది గోదారి//నీ సెను నీ సెలుక ఎడారి// రైతన్న నీ బతుకు అమాస// ఎండబెట్టి చూస్తుంద్రు తమాషా..' తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలాంటి ఎన్నో పాటలను ప్రజాకవులు రాశారు. 'వానమ్మ వానమ్మ వానమ్మ// ఒక్కసారన్న వచ్చి పోవే వానమ్మ// చెరువుల నీళ్లు లేవు// సేలల్లో నీళ్లు లేవు నిన్ను నమ్మిన రైతు// కళ్లల్లో నీళ్లు లేవు..' అంటూ ప్రజాకవి, ప్రజా వాగ్గేయకారుడు జయరాజన్న రాశారు. 'తెలంగాణలో రైతుల కండ్లల్లో నీళ్లు లేవు.. ఏడ్సి ఏడ్సి మనిషి ఒంట్లో కూడా నీళ్లు ఆరిపాయే. వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా. తెలంగాణలో జీవనదులు ఎన్ని ఉన్నా చెరువులు ఎండిపోయి, జీవమున్న సెలకలు జీవం లేని సెలకలు అయినాయి' అని వరుణ దేవుడిని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలా ఎందరో ప్రజా కవులు ఎన్నెన్నో పాటలు రాశారు. తెలంగాణ కరువుకు బాణీలు కట్టారు. కానీ, తెలంగాణ స్వప్నం సాకారమయ్యాక పదేండ్లలో కరువు పరార్ అయ్యింది. ఒక్కటంటే ఒక్క పాట కూడా వినిపించలె. మళ్లీ ఇప్పుడు ఆ పాటలను రాయాల్సిన, పాడుకోవాల్సిన గత్యంతరం పట్టడం తెలంగాణ చేసుకున్న దురదృష్టం.

# ఉమ్మడి చితిపేర్పు

'యుద్ధం' రెండక్షరాల మాటే, 'శాంతి' కూడా అంతే! విచిత్రంగా, చావుబతుకులు రెంటినీ ఇముడ్చుకున్నవి కూడా ఆ రెండేబీ జీవన ప్రవాహానికి రెండు వైపులా కాపుకాసే తీరాలూ, మనిషిని ఇరువైపులా మోహరించిన భిన్న ధ్రువాలూ అవేబీ వాటి మధ్యనే మానవ సంచారం. లియో తొలు స్తాయ్ 'వార్ అండ్ పీస్' పేరుతో, నిర్దిష్ట స్థలకాలాల నేపథ్యంతో రచించిన ఐతిహాసిక నవలలో మార్చి మార్చి జరిగే ఆ సంచారాన్ని అత్యద్భుతంగా, ఆర్ద్రంగా కళ్ళకు కట్టిస్తాడు. యుద్ధమూ, శాంతీ మనిషితోనే పుట్టి ఉంటాయి. బహుశా మనిషి తొలి యుద్ధం సాటిమనిషితో కాదు, ప్రకృతి శక్తులతో! అది బతకడానికి మొదలైన యుద్ధంబీ మనుషులొకరి నొకరు చంపుకునే యుద్ధం ఆ తర్వాత వచ్చిందిబీ నాగరికత ముదిరినకొద్దీ అది మహాయుద్ధాల స్థాయికి చేరింది. శాంతి అన్నది యుద్ధమనే రెండు క్రూర సింహాల మధ్య ఇరుక్కున్న బెదురుచూపుల లేడికూనా, మండు టెడారిలో అక్కడక్కడ మరులుగొలిపే శీతలజలచ్ఛాయా అయింది. మనిషి ఒంటిగా ఉన్నప్పుడు బతకనిచ్చే, బతుకునిచ్చే శాంతినే కోరుకుంటాడుబీ పదిమందిలో ఒకడైనప్పుడే యుద్ధపిపాసి అవుతాడు. ఈ చంచలత్వం మనిషి స్వభావంలోనే ఉంది. తన శాంతి యుత అస్తిత్వానికే చేటు వచ్చినప్పుడు చావో, రేవో తేల్చుకోవాలనుకోవడం సహేతుకమేబీ కానీ ఏదో ఒక విస్తరణ దాహంతో రక్తపుటేరులు పారించడంలోనే ఎక్కువ చరిత్ర మూటగట్టుకున్నాడు. తన లక్షల సంవత్సరాల మనుగడలో శాంతియుత సహజీవనంపై ఇంతవరకు ఏకీభావానికి రాలేక పోయాడు. అతని అనేకానేక విజయాలను నిలువునా వెక్కిరించే మహా వైఫల్యం అదే. ప్రకృతి ప్రణాళికలో లేని బలవంతపు చావును కొని తెచ్చుకునే వికటించిన తెలివి మనిషిది. ప్రపంచ సాహిత్యంలోని అనేక శిఖరాయమాన రచనల్లో యుద్ధమే ఇతివృత్తం. దేశ కాలాలు, భాషా సంస్కృతులు వేరైనా అవి ఒక్కలానే యుద్ధభాష మాట్లాడాయి, యుద్ధ సంస్కృతిని చిత్రించాయిబీ యుద్ధం తెచ్చిపెట్టే అపార విధ్వంసంపై, సృష్టించే దుఃఖసముద్రాలపై ఒక్క గుండెతోనే స్పందించాయి. యుద్ధాలను గర్హించే పాత్రలకూ, ఆకాశానికెత్తే పాత్రలకూ కూడా ఒకే గౌరవాన్ని కట్టబెట్టాయి. యుద్ధాలు తగవంటూనే పోరాడి ప్రాణాలు బలిపెట్టిన వీరులకు హారతి పట్టాయి. మహాభారతాన్నే తీసుకుంటే,




యుద్ధం వద్దన్నవారు కూడా యుద్ధంలోకి దిగిపోయినప్పుడు, విదురుడొక్కడే ఒంటరిగా ఒడ్డున మిగిలిపోతాడు. అంతవరకు కురుపాండవులుభయుల శ్రేయస్సునూ కోరుకున్న భీష్మ పితామహుడు యుద్ధంలో పాండవ పక్షాన్ని నిర్దాక్షిణ్యంగా నరికి పోగులుపెడతాడు. చస్తే యుద్ధంలోనే చావాలి, ఇంట్లో రోగమొచ్చి చావడం కన్నా పాపమేదీ ఉండదని ఉద్బోధిస్తాడు. అర్జునుడు తనను చంపుతానని ప్రతిజ్ఞ చేసినప్పుడు ప్రాణభయంతో వచ్చి తనను కలిసిన సైంధ వునితో ఆచార్య ద్రోణుడూ అదే అంటాడుబీ 'మృత్యువుకెందుకు భయపడుతున్నావు, వెళ్ళి యుద్ధం చేయి, ఎవరూ భూమ్మీద శాశ్వతం కాదు, అందరూ పోయేవాళ్ళే' నంటాడు. 'వార్ అండ్ పీస్'లో మరియా దిమిత్రెవ్నా అనే పాత్ర, తన కొడుకులు నలుగురు సైన్యంలో ఉన్నారనీ, అయినా తనకు చింత లేదనీ, చావనేది ఇంట్లో పడుకుని ఉన్నా వస్తుందనీ సగర్వంగా అంటుంది. యుద్ధానికి ఎందుకు సిద్ధమవుతున్నావని పియర్ అనే పాత్ర తన మిత్రుడు ప్రిన్స్ ఆంద్రైని అడిగినప్పుడు, 'ఏమో, ఎందుకో నాకే తెలియదు, ఇప్పుడు జీవిస్తున్న జీవితం నాకు నచ్చడంలే'దని అతనంటాడు. హెూమర్ కృతి 'ఇలియడ్'లో ట్రాయ్ రాకుమారుడు హెక్టర్, అర్జునుడిలానే యుద్ధాన్ని ద్వేషిస్తాడు, తన భార్య శత్రువుకి బానిసగా చిక్కి ఊడిగం చేసే దృశ్యాన్ని ఊహించుకుని కుంగిపోతాడు, అయినా సరే యుద్ధం చేసి అఖిలీస్ చేతిలో మరణిస్తాడు. అఖిలీస్ చంపడంలోనే వెర్రి ఆనందాన్ని అనుభవిస్తాడు, అదే ఉత్తమోత్తమ పుణ్యకార్యమనుకుంటాడు, ఆ రోజుకి యుద్ధమైపోయాక మళ్ళీ మనిషై పోతాడు. తను రథానికి కట్టి ఈడ్చుకొచ్చిన హెక్టర్ మృతదేహాన్ని యాచించడానికి అతని తండ్రి ప్రియామ్ వచ్చినప్పుడు, అతణ్ణి సగౌరవంగా ఆహ్వానించి శవాన్ని అప్పగించి పంపిస్తాడు. యుద్ధవ్యతిరేకతా, యుద్ధప్రియత్వాల మధ్యబీ మానుష, అమానుషత్వాల మధ్య మనిషి ఊగిస లాట ఆశ్చర్యం గొలుపుతుందిబీ క్షతగాత్రుడై పడున్న శత్రువీరుడు ఆంద్రైని చూసి నెపోలియన్ గుండె కరుగుతుంది. తన చేతిలో మరణించిన వాలిపై పడి తారా, రావణునిపై పడి మండోదరీ హృదయ విదారకంగా రోదిస్తున్నప్పుడు రాముడు మ్రాన్పడి ఉండిపోతాడు. ఏ యుద్ధంలోనైనా విజేతలు, పరాజితులన్న తేడా కేవలం సాంకేతికమేబీ అంతిమ విజయం మృత్యు, విధ్వంసాలదే! విజేత పక్షానికి చెందిన గర్భవతి ఉత్తర, భర్త అభిమన్యుని మరణానికి కన్నీరుమున్నీరవుతుంది. ఉప పాండవులను పోగొట్టుకున్న ద్రౌపది కడుపుకోతా, నూరుగురు కొడుకులను కోల్పోయిన గాంధారి గర్భశోకమూ ఒక్కటే అవుతాయి. నివాసాలు శ్మశానాలవుతాయి, ఊళ్ళు కాలిబూడిదవుతాయి,కొంపలు కొల్లేరవుతాయి, ఖజానాలు ఖాళీ అవుతాయి, శవాల గుట్టల మధ్య బతికున్నవాళ్లు జీవచ్ఛ వాలవుతారు. గాంధారి శోకం శాపమై యదువంశాన్ని పట్టి కుదుపుతుంది, యుద్ధం ఇంకో యుద్ధానికే బీజావాపమవుతుంది, విధ్వంసం మరో విధ్వంసానికే దారి తీయిస్తుంది. శాంతి, రెండు యుద్ధాల మధ్య విరామ చిహ్నమవుతుంది. ఎంతో ఎదిగామనుకునే ఈ రోజున కూడా యుద్ధానికీ,

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన
# నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల పరిశీలన

ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు పంప్ హౌస్ వరకు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు..



అనంతపురం, : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు పంప్ హౌస్ వరకు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పరిశీలించారు. సోమవారం ఉరవకొండ పట్టణం మరియు చిన్నముష్టూరు గ్రామం వద్దనున్న హంద్రీనీవా ప్రధాన కాలువ వంతెన నుండి కాలువ మీద లత్తవరం బ్రిడ్జి, పిసి.ప్యాపిలి, వజ్రకరూరు మండలంలోని రాగులపాడు పంప్ హౌస్ వరకు కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అనంతరం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ ని, మండలంలోని లత్తవరం గ్రామంలో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ వెడల్పు పనులు గురించి, ఎన్ని చెరువులకు కాలువ ద్వారా నీరు అందిస్తున్నారు, పంప్ హౌస్ లో ఎన్ని రోజులు నీటిని పంప్ చేస్తారు, తదితర వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాగులుపాడు వద్ద హెలిప్యాడ్, సభ నిర్వహించేందుకోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్డీఓ ఎస్ఆర్వీఎస్ శ్రీనివాస్, ఆర్బి ఎస్ఈ రాజగోపాల్, సిఐలు చినగోస్, మహానంది, రాజు, మస్తాన్, కెనాల్ ఇన్చార్జ్ డిఇ పివి.రమణ, తహసీల్దార్లు మహబూబ్ భాష, ఎంపిడిఓ రవిప్రసాద్, జెఈలు సురేష్ నాయక్, భార్గవి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపికైన
# పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి

### మానవీయ సేవలలో అగ్రగామిగా అత్యున్నత పనితీరును చూపిన చదలవాడ

విజయవాడ, : మానవీయ సేవల్లో మెరుగైన పనితీరుకు గుర్తింపుగా పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక అయ్యారు. ఇటీవల ముంచెత్తిన వరదలలో స్థానిక ప్రజానీకాన్ని ఆదుకునే ప్రయత్నంలో నాగరాణి చేసిన కృషి గుర్తింపుగా 2023%-24, 2024-%25 సంవత్సరాలకు గాను రెడ్ క్రాస్ ఈ అవార్డును ప్రకటించింది. కనీస రవాణా సదుపాయాలు సైతం అందుబాటులోకి రాని విపత్కర తుఫాను పరిస్థితుల్లో ప్రోటోకాల్ ను పక్కన పెట్టి ద్విచక్ర వాహనంపై లోతట్టు ప్రాంతాలను సందర్శించి బాధితులకు బాసటగా నిలిచారు. బుడమేరు వరద ముంపు బాధితులకు అండగా దాదాపు వారం రోజుల పాటు విజయవాడకు పెద్దయెత్తున ఆహార పదార్థాలను సరఫరా చేయించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి వరద భాదితుల సహాయార్థం పెద్దయెత్తున నిధులు సమకూర్చి స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకుకి అందించి మరికొందరికి ప్రేరణగా నిలిచారు. నాగరాణి అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి అభినందనలు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు మాననీయ ఎస్. అబ్దుల్ నజీర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర రెడ్ క్రాస్ సహజ విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, ఫస్ట్ఎయిడ్ శిక్షణా కార్యక్రమాలు, వృక్షారోపణ కార్యక్రమాలు వంటి అనేక మానవతా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందంజలో ఉంది.ప్రపంచ రెడ్ క్రాస్, తలసీమియా దినోత్సవాల సందర్భంగా మే 8న విజయవాడ రాజ్ భవన్ దర్బార్ హాల్లో నిర్వహించనున్న కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ నాగరాణికి ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. 1920లో పార్లమెంట్లో ఆమోదించబడిన చట్టం ద్వారా స్థాపించబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, 1954లో సవరణ అనంతరం జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ ఈ సంస్థకు అధ్యక్షత వహిస్తున్నారు. చదలవాడ నాగరాణి అందుకోనున్న ఈ అవార్డు, రాష్ట్రవ్యాప్తంగా మానవతా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న సేవాభిమానుల త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది.

## ఎంపీడీవో మాలతి ని
# సత్కరించిన టిడిపి నేతలు, ఉపాధి సిబ్బంది



కేవీబీ పురం : కె వి బి పురం మండలం ఎంపీడీవో మాలతి ని సోమవారం ఎంపీడీవో ఛాంబర్ లో టిడిపి నేతలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది వేరువేరుగా శాలువాతో ఘనంగా సత్కరించారు. కెవిబిపురం మండల ఎంపీడీవో గా మాలతి శనివారం బాధ్యతలు చేపట్టిన సంగతి పాఠకులకు విధితమే. సోమవారం తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సైతం ఎంపీడీవో మాలతిని ఘనంగా శాలువాతో సత్కరించారు. టిడిపి నేతలు సత్యవేడు నియోజకవర్గం యువ నేత డాక్టర్ రమేష్ బాబు, రాయిపేడు సర్పంచ్ బాలాజీ ఛెంగా రెడ్డి, ప్రొఫెషనల్ వింగ్ సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షులు కంద స్వామి, యువ నేత అయ్యప్ప ప్రొఫెషనల్ వింగ్ కెవిబిపురం మండల అధ్యక్షులు నీరువాయి ప్రవీణ్ కుమార్, దేవిడ్ శివరావు నాగరాజు రెడ్డి పరంధామ్ రెడ్డి మాజీ ఎంపిటిసి వెంకటేష్ సుధాకర్ దాము, అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో భాస్కరయ్య జేఈ భాస్కరరావు టెక్నికల్ అసిస్టెంట్లు జిసి వెంకటయ్య యోగరాజు గాయత్రి కంప్యూటర్ ఆపరేటర్లు జయశ్రీ ఇనయ తుల్లా, ఫీల్డ్ అసిస్టెంట్లు మనోహర్ నరేంద్ర బత్తయ్య అఖిల్ మహేష్ తదితరులు ఉన్నారు



## ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ



జూపాడుబంగ్లా : అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎండా నాక వాననక ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా న్యూస్ కవరేజ్ నిమిత్తం వెళ్తుంటారని, కొన్ని సందర్భాలలో గంటల తరబడి ఎండలలో న్యూస్ కవరేజ్ చేయవలసి ఉంటుందని, అలాంటి సందర్భాలలో జర్నలిస్టులకు ఈ టోపీలు ఎంతగానో ఉపయోగపడతావన్నారు.అనంతరం అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉండడంతో జర్నలిస్టులకు వడదెబ్బ తగలకూడదని దేశంతో మా ఆల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో టోపీలు పంపిణీ చేయడం జరిగిందని, అందులో భాగంగానే నేడు ఎమ్మార్వో చంద్రశేఖర్ నాయక్, మరియు ఎంపీడీవో గోపికృష్ణ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందని సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్ర, హౌసింగ్ ఏఈ జ్యోతి, ఏపీఎం అమ్మమ్మ, మరియు జర్నలిస్టులు గోవర్ధన్, నాగభూషణం,నజీర్, రామకృష్ణ,చంద్రశేఖర్, నాగేశ్వరరావు, సురేంద్ర,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా
# తీర్చిదిద్దాలన్నదే సీఎం సంకల్పం -మంత్రి నారాయణ

రాష్ట్ర వ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక

పేద మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యం

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

రాష్ట్రంలోనే మొట్టమొదటి తృప్తి కాంటీన్ నెల్లూరులో ప్రారంభించిన మంత్రి

మంగళహారతితో ఘణ స్వాగతం పలికిన మెప్మా మహిళలు

సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ స్మార్ట్ స్ట్రీట్ ప్రయోగం






నెల్లూరు,: పేద మహిళలకు చేయూతనిచ్చి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు.సోమవారం ఉదయం నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ సమీపంలో 12.5 లక్షల వ్యయంతో మెప్మా ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ ను మెప్మా ఎండి తేజ్ భరత్ తో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. కాంటీన్ నిర్వహణ పై మహిళా వ్యాపారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తృప్తి కాంటీన్ ప్రారంభించటం చాలా తృప్తిగా ఉందన్నారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పంగా మంత్రి చెప్పారు. స్మార్ట్ స్ట్రీట్ ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్రం లోనే తొలి తృప్తి కాంటీన్ నెల్లూరు లో ప్రారంభించామని, సారా ప్రాజెక్టు టై అప్ తో నలుగురు మెప్మా మహిళలతో కాంటీన్ ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల మంది మెప్మా మహిళలతో 700 కాంటీన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఒక్కో మహిళా ఎంటర్ ప్రయినర్ నెలకు 30 వేలు సంపాదించేలా చేస్తామని చెప్పారు. ఒక్కొక్క తృప్తి క్యాంటీన్లో నలుగురు మెప్మా మహిళలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతారని, పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. పేద మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ప్రభుత్వం తరఫున వారికి చేయూతనిచ్చి స్వయం ఉపాధితో పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రధాన లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం కాంటీన్ లో తొలి బోణీ చేసారు .కాఫి ,టీ అమ్మి మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించారు .అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్ , మెప్మా పీడీ రాధమ్మ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి ,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,తాజా మాజీ కార్పొరేటర్లు ,మెప్మా మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ,టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపిటిఎఫ్

రాష్ట్ర నాయకులు ముత్యాలప్ప




ధర్మవరం : రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం పాత తాలూకా కేంద్రంలో జోనల్ బాధ్యులు బలరాముడు అధ్యక్షతన ఒకరోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు బికే ముత్యాలప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలు అయిన పిఆర్సి కమిటీని వెంటనే వేయాలని 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఎ లను మంజూరు చేయాలని తెలిపారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తుంటే ఆ జీవో ను రద్దు చేయకుండా గతంలో ఆరు రకాల ఉన్న పాఠశాలను ఇప్పుడు మరీ 9 రకాల పాఠశాలలుగా మారుస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ అనేక అసంబద్ధ విధానాలతో మొత్తానికి ప్రభుత్వ పాఠశాలలనే మూసివేసే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కోరకం పాఠశాలలో ఒకరకమైన విద్యార్థి, ఉపాధ్యాయనిష్పత్తిని పాటిస్తూ అందరికీ సమాన విద్య హక్కును ప్రభుత్వం కాలరాస్తున్నది అని మండి పడ్డారు. మున్సిపల్ పాఠశాలలు తీవ్రమైన ఉపాధ్యాయుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని అప్గ్రేడ్ అయిన పాఠశాలలకు హెచ్ఎం, ఉపాధ్యాయ పోస్టులు కేటాయించి, విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు జోనల్ బాధ్యులు బలరాముడు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి పాటిస్తున్నదని, అనేక అసంబద్ధ విధానాలతో ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలను జరపాలని ప్రయత్నం చేస్తుందని, బదిలీలలోనీ అసంబద్ధ విధానాలను తొలగించి అందరికీ సమన్యాయం చేసే విధంగా బదిలీలు జరపాలని తెలిపారు.ఆ తర్వాత వివిధ డిమాండ్లతో కూడిన మెమొండమును స్థానిక తహసిల్దార్ కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ పరిధిలోని వివిధ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, శివానంద, శ్రీనివాసులు, జగదీష్, బాలయ్య, నరసింహులు, హరిప్రసాద్, గోపాల్, శంకర్ నారాయణ, వాసు, కుమార్, రవికుమార్, హేమంత్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి

# ప్రజల నుండి స్వీకరించే అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి



బుక్కరాయసముద్రం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుండి స్వీకరించే అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు.సోమవారం ఉదయం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్ట వద్దనున్న శ్రీ అనంత షిరిడి సాయి కళ్యాణ మండపంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి తో కలిసి ప్రజల నుంచి అర్జీలను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ ఏ.మాలోల, అనంతపురము ఆర్డీవో కేశవనాయుడు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, సివిల్ సప్లైస్ డి.ఎం. రమేష్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 506 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కావున జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు అర్జీదారుల నుండి స్వీకరించే పి.జి.ఆర్.ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించడమే కాకుండా, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయిలోనే కాకుండా డివిజన్, మండల స్థాయిలోని అధికారులు సైతం అర్జీల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపించాలన్నారు.అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి ,ఈ సందర్భంగా సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. సదరు అర్జీల పరిష్కారంపై ఐ వి ఆర్ ఎస్ సిస్టం ద్వారా ప్రజల నుండి అభిప్రాయాన్ని కూడా ప్రభుత్వం తెలుసుకుంటోందన్నారు.కావున అర్జీలను సంతృప్త స్థాయిలో పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించిన రసీదులను అర్జీదారులకు అందివ్వడమే కాకుండా,వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో పేర్కొన్న సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఒకవేళ వారు పేర్కొన్న అంశాలకు సంబంధించి ఏవైనా పరిష్కరించేందుకు వీలుకానప్పుడు అందుకు సహేతుకమైన కారణాలను కూడా ప్రజలకు తెలియచెప్పాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలీం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, బుక్కరాయసముద్రం తహసిల్దారు, ఎంపీడీవో ,ఆయా శాఖల జిల్లా మరియు మండల

## హిందూసనతన ధర్మం నేర్పడం చిన్నప్పుడే అవసరం......

విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ .



కర్నూలు సిటీ : విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా,శ్రీ అభయాంజనేయ స్వామి ప్రఖండలోని హరిశ్చంద్ర శరీన్ నగర్, శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో గత ఆరు రోజులుగా" విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం " ఆధ్వర్యంలో జరుగుతున్న " బాబాలికల వేసవి శిక్షణా శిబిరం " ముగింపు సభకు ముఖ్య అతిథి గా విచ్చేసినన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్ మాట్లాడుతూ.... మొక్కై వంగనిది మానై వంగదన్న నానుడిని అనుసరించి చిన్నప్పుడే సనాతన హైందవ ధర్మం లోని సంస్కృతి, సంప్రదాయం, దేశభక్తి, దైవభక్తి, సామాజిక సమరసత వంటి సుగుణాలను అలవాటు చేయడానికి చిన్నప్పుడే బీజం పడాలని, తద్వారా రేపు పిల్లలంతా పెద్దవారై, దేశం కోసం ధర్మం కోసం పనిచేసేలా వారిని సంఘటితం చేయడానికి ఇటువంటి బాలబాలికల వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని తెలియజేశారు.అంతకు ముందు ఉదయం 11:00 గం.లకు విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం పిల్లలు జైశ్రీరామ్...జై జై శ్రీరామ్ అంటూ శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయం ఇరువైపులా ఉన్న వీధులగుండా వారే తయారు చేసుకున్న చిన్న పల్లకీలో భగవాన్ "రామ్ లల్లా " చిన్న విగ్రహాన్ని ఊరేగించారు. 11:30 విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు గారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన బాలబాలికల వేసవి శిక్షణా శిబిర సభలో మాట్లాడుతూ జిల్లా మాతృశక్తి కన్వీనర్ శ్రీమతి పావని అక్కయ్య గత 17 సం.లుగా ఇక్కడ ఉన్న పిల్లలకు ప్రతి ఆదివారం ఉ 9:30 గం లో నుండీ 11:00 గం.ల వరకు విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం పేరుతో పిల్లలకు హిందూ దేవీ,దేవతల శ్లోకాలు,నిత్య సాధన శ్లోకాలు,సుభాషితాలు,తెలుగు పద్యాలు, నీతి కథలు,దేశభక్తి గీతాల వంటివి నేర్పిస్తూ వీశేషంగా గత నెల 29/4/25 వతెదీ నుండి నిన్నటి 4/05/25 వరకు ప్రతి రోజు పిల్లకు శిక్షణను ఇచ్చి వారిచే ఈ రోజు ప్రదర్శన చేయించడం చాలా ఆనందం దాయకమని అన్నారు, శ్రీ విశ్వ హిందూ పరిషత్ (వెంకటరమణ కాలని పరిధి) వేంకటేశ్వర స్వామి ప్రఖంఢ కార్యదర్శి కరణం సుధాకర్ మాట్లాడుతూ ఇంత మంది పిల్లలు చక్కగా శ్లోకాలు,పాటలు,పద్యాలు పాడుతుంటే తనకు తాన చిన్నతనం గుర్తుకు వస్తున్నదని, తాము 1 వ పట్టణ పోలీసుస్టేషన్ దగ్గర మెయిన్ బజార్ లో ఉన్న రామాలయం లో మాళిగి నారాయణా చార్యులు,మాళిగి వ్యాసరాజ్ ఆధ్వర్యంలో బాల సంస్కార కేంద్రంలో శిక్షణ పొందామని, అప్పుడు నేర్చుకున్నవి ఇప్పటికీ మర్చిపోలేదని చిన్నప్పుడు నేర్చుకున్నందుకే తమకు అవన్నీ ఇంకా గుర్తున్నాయని చెప్పి తెలియజేశారు. అనంతరం పిల్లలందరికీ విచ్చేసిన అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి కన్వీనర్ మాలికి పావని నిర్వహించారు, ప్రసాద వితరణ తో కార్యక్రమం సమాప్తమైంది.ఈ కార్యక్రమంలో శ్రవణ్,సహస్ర,60 మంది బాలబాలికలు పాల్గొన్నారు.



## ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి బీసీ విద్యార్థి సంఘం డిమాండ్


ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫ్లెక్సీలు

బీసీ విద్యార్థి సంఘంరాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ



కర్నూల్ : కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పేపర్ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేపట్టడం జరుగు తుందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటనలు చేసిన ఆ ప్రకటనను ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్లు చేస్తూ నగరంలో వివిధ సంస్థలకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు.నారాయణ చైతన్య ఎడిపై మోంటెస్సోరి, ఢిల్లీ పబ్లిక్,కేశవ రెడ్డి,శ్రీలక్ష్మి, రవీంద్ర స్కూల్స్ కార్పొరేట్ మరియు ఇంటర్నేషనల్ విద్యాసంస్థలు ఇప్పటికే అడ్మిషన్లు పూర్తి చేశారన్నారు.ఈ నెలలో చేసుకుంటే ఒక ఫీజు జూన్ మాసంలో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పూర్తి అయినాయని బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారు తప్ప ఎక్కడ కూడా ప్రత్యక్షంగా సందర్శించింది లేదన్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ అధికారులు తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలను సందర్శించి ఏవైతే అడ్మిషన్లు చేస్తున్నారో వాటి పైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు మనోహర్, శివ, ఎల్ల రాముడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇకపై అమెరికా మార్కెట్‌లో విక్రయించే ఐఫోన్‌ల తయారీ భారత్‌లోనే..!



అమెరికా, చైనా దేశాల మధ్య టారిఫ్‌ల యుద్ధం మరింత ముదురుతోంది. ఈ నేపథ్యంలో ఈ టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీకి సంబంధించిన పూర్తి అసెంబ్లీని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది. వచ్చే ఏడాది సాధ్యమైనంత తొందరగానే అమెరికా ఫోన్‌లకు సంబంధించిన యాపిల్ ఐఫోన్ అసెంబ్లీ భారత్‌కు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని పలు ఆంగ్ల మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం తయారు చేసే ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మీడియా రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14 శాతం కాగా, దాదాపు 80 శాతం ఐఫోన్‌లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో యాపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాకు దిగుమతి చేసుకుంటే 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా చైనా, భారత్‌లలో తయారయ్యే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా మార్కెట్‌లో భారీ వ్యత్యాసం ఉండనుంది. చైనాతో పోలిస్తే భారత్‌లో తయారయ్యే ఐఫోన్‌ల ధరలు తక్కువగా ఉండనున్నాయి. ఈ క్రమంలోనే ఐఫోన్‌ల తయారీని భారత్‌కు మార్చాలని యాపిల్ కంపెనీ యోచిస్తోంది. అదే జరిగితే అమెరికా మార్కెట్‌లో ఇక నుంచి 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే కనిపించనున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. దాంతో చైనా కాకుండా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని యాపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దాంతో యాపిల్ కంపెనీ మన దేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో యాపిల్ కంపెనీ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేసింది.

## సూచీల వరుస ర్యాలీకి బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. మదుపరులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతోపాటు కార్పొరేట్ల నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు సూచీలను నష్టాల్లోకి నెట్టింది. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడం, ఆసియా-యూరప్ ఈక్విటీలు ఒడిదుడుకులకు లోనుకావడం మదుపరులను అమ్మకాలవైపు నడిపించాయి. ఫలితంగా ఏడు రోజులుగా భారీగా పుంజుకున్న సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 400 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 315.06 పాయింట్లు కోల్పోయి 79,801.43 వద్ద ముగిసింది. మరోసూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 82.25 పాయింట్లు కోల్పోయి 24,246.70 వద్ద స్థిరపడింది. గడిచిన ఏడు రోజుల్లో సెన్సెక్స్ 6,269.34 పాయింట్లు లేదా 8.48 శాతం, నిఫ్టీ 1,929.8 పాయింట్లు లేదా 8.61 శాతం చొప్పున పెరిగిన విషయం తెలిసిందే. కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు మార్కెట్ల ర్యాలీకి బ్రేక్‌లు వేశాయని జియోజిట్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

**నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో ఎఫ్ఎంసీజీ దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ షేరు 4 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది.**

**దీంతోపాటు భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐటీసీ, కొటక్ బ్యాంక్, మారుతి, ఎస్బీఐ షేర్లు నష్టపోయాయి.**

**కానీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, టైటాన్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, నెస్లె, ఎల్అండ్‌టీ షేర్లు లాభాల్లో ముగిశాయి.**

**రంగాలవారీగా చూస్తే రియల్టీ అత్యధికంగా 1.39 శాతం నష్టపోగా, ఎఫ్ఎంసీజీ, టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, కన్స్యూమర్, ఐటీ, పవర్ రంగ సూచీలు నష్టపోయాయి.**

## లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై టీసీఎస్..

రూ.10 లక్షలు కంటే విలువైన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు,
స్పోర్ట్స్‌వేర్ తదితర వస్తూత్పత్తుల కొనుగోళ్లపై వర్తింపు
స్పష్టం చేసిన ఆదాయ పన్ను శాఖ




రూ.10 లక్షలు, ఆపై విలువ కలిగిన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు, పాదరక్షలు, స్పోర్ట్స్‌వేర్ తదితర లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై ఇక నుంచి 1 శాతం ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్) వర్తిస్తుందని ఆదాయ పన్ను (ఐటీ) శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా ఓ నోటిఫికేషన్‌ను ఐటీ శాఖ విడుదల చేసింది. ప్రస్తుతం రూ.10 లక్షలు, ఆపై విలువైన మోటర్ వాహనాలపై 1 శాతం టీసీఎస్ పడుతున్నది. ఈ ఏడాది జనవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. గత ఏడాది జూలైలో ప్రకటించిన బడ్జెట్‌లో భాగంగా వచ్చిన ఆర్థిక చట్టం-2024 ద్వారానే దీన్ని పరిచయం చేశారు. ఈ క్రమంలో ఇకపై మరికొన్ని ఖరీదైన ఐటెమ్స్‌పైనా సదరు టీసీఎస్ ఉంటుందంటున్నాయి ఐటీ శాఖ వర్గాలు.

### టీసీఎస్ అంటే?

ఏదైనా వస్తూత్పత్తిని అమ్మినప్పుడు దానికి సంబంధించిన చెల్లింపులు (బిల్ పేమెంట్) జరిగే సమయంలోనే కొనుగోలుదారుడి నుంచి అమ్మేవారు వసూలు చేసే ట్యాక్స్‌నే టీసీఎస్ అంటారు. అయితే కొన్నవారు ఈ పన్ను మొత్తాన్ని తమ ఐటీ రిటర్నులను దాఖలు చేసేటప్పుడు క్లెయిం చేసుకోవచ్చు. కాగా, అదనపు ఆదాయాన్ని ఆర్జించాలనే లక్ష్యంతో ఈ టీసీఎస్‌ను విధించట్లేదని, లగ్జరీ వస్తూత్పత్తులను కొనేటప్పుడు కొనుగోలుదారుడు సమర్పించే పాన్ (పర్మనెంట్ అకౌంట్ నెంబర్)

# వచ్చే ఏడాది తులం బంగారం ధర రూ.1,53,000 అవుతుందా?



ప్రపంచ ఆర్థిక అస్థిరత, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, డాలర్ బలహీనపడటం బంగారం ధరల పెరుగుదలకు కారణమని యార్దేని అంటున్నారు. డాలర్ బలహీనపడటం వల్ల ఇతర కరెన్సీలలో పెట్టుబడి పెట్టే వారికి బంగారం చౌకగా మారింది. ఇది డిమాండ్‌ను పెంచింది.. అక్షయ తృతీయకు ముందే బంగారం ధర లక్ష రూపాయలను తాకింది. 2025 సంవత్సరంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. 2025 చివరి నాటికి బంగారం ఔన్సుకు %వి%4,000 కు చేరుకుంటుందని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని విశ్వసిస్తున్నారు. వచ్చే ఏడాది అంటే 2026 లో అది ఔన్సుకు %వి%5,000 సంఖ్యను కూడా దాటవచ్చు. అంటే ఈ సంవత్సరం బంగారం రూ.1,35,000కి చేరుకోవచ్చు. 2026 సంవత్సరంలో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,53,000 వరకు చేరవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ 20న, ప్రపంచ మార్కెట్లో బంగారం స్పాట్ ధర ఔన్సుకు 1.7% పెరిగి %వి%3,383.87కి చేరుకుంది. ఇది కొత్త రికార్డు. అమెరికా బంగారు ఫ్యూచర్స్ కూడా ఔన్సుకు 2% పెరిగి %వి%3,396.10కి చేరుకుంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం దాదాపు 29% రాబడిని ఇచ్చింది. గత అక్షయ తృతీయ నుండి ఇది 35% కంటే ఎక్కువ పెరిగింది.

### బంగారం ఎందుకు ఖరీదైనది అవుతోంది?

ప్రపంచ ఆర్థిక అస్థిరత, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, డాలర్ బలహీనపడటం బంగారం ధరల పెరుగుదలకు కారణమని యార్దేని అంటున్నారు. డాలర్ బలహీనపడటం వల్ల ఇతర కరెన్సీలలో పెట్టుబడి పెట్టే వారికి బంగారం చౌకగా మారింది. ఇది డిమాండ్‌ను పెంచింది. చాలా దేశాలు డాలర్‌ను సురక్షితమైన ఆస్తిగా పరిగణించడం లేదని, బదులుగా బంగారాన్ని దాచుకుంటున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా అమెరికాతో సంబంధాలు బలహీనంగా ఉన్న దేశాలని చెప్పారు. దీనితో పాటు ప్రపంచంలోని చాలా కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని వేగంగా కొనుగోలు చేస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగుతుందని యార్దేని భావిస్తున్నారు. నేటి అస్థిర వాతావరణంలో పోర్ట్‌ఫోలియోలో బంగారం ఉండటం ముఖ్యం. ఇది స్టాక్, బాండ్ మార్కెట్ల అనిశ్చితి నుండి రక్షించడానికి సహాయపడుతుంది. అయితే ఇటీవలి కాలంలో ధరలు బాగా పెరిగాయని, దీని వల్ల సమీప భవిష్యత్తులో స్వల్ప తగ్గుదల సంభవించవచ్చని, అయితే పెట్టుబడికి ఇది మంచి అవకాశంగా ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు ట్రంప్ జూలై 1 వరకు కొన్ని సుంకాలను వాయిదా వేసారని, మార్కెట్ త్వరలో శుభవార్త అందుకుంటుందని ఇది సంకేతం కావచ్చని ఆయన అన్నారు.

# ఇంట్లో ఎంత బంగారం, నగదు ఉంచుకోవచ్చు.. నిబంధనలు ఏమిటి..?

మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి.. ఆదాయపు పన్ను శాఖ ఒకరి ఇల్లు లేదా కార్యాలయంపై దాడి చేసి పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు మీరు చాలాసార్లు వినే ఉంటారు. అలాంటి సందర్భాలలో కొన్నిసార్లు నగదు, నగలు స్వాధీనం చేసుకుంటారు. కొన్నిసార్లు ఆ వ్యక్తిని కూడా అరెస్టు చేస్తారు. ఇది ప్రజల మనస్సులలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఇంట్లో అదనపు నగదు లేదా ఆభరణాలను ఉంచుకోవడం చట్టబద్ధంగా నేరమా? దీన్ని మనం ఇంట్లో ఉంచుకోగలిగితే, మనం ఎంత ఉంచుకోగలం? దాని గురించి తెలుసుకుందాం.



### ఇంట్లో నగదు ఉంచడానికి నియమాలు:

మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు ఉండాలి. దీన్ని మీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో పేర్కొనాలి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 68 నుండి 69%దీ% వరకు మూలం లేని ఆదాయానికి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. మీరు నగదు మూలాన్ని వివరించలేకపోతే, దానిని మూలం లేని ఆదాయంగా పరిగణిస్తారు. దానిపై భారీ జరిమానా విధించవచ్చు. దీనిపై దాదాపు 78 శాతం పన్ను విధించే అవకాశం ఉంటుంది.

### ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చు!

భారతదేశంలో ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. ఇంట్లో బంగారాన్ని ఉంచుకోవడానికి ఒక పరిమితిని నిర్ణయించారు. దీని ప్రకారం, ఇంట్లో పురుషులు, మహిళలకు ఈ పరిమితి భిన్నంగా ఉంటుంది. %జదీఱ% (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) నిబంధనల ప్రకారం.. మీరు ఇంట్లో కొంత మొత్తంలో బంగారాన్ని మాత్రమే ఉంచుకోవచ్చు. మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బంగారాన్ని ఉంచుకుంటే మీరు దానికి రుజువును అందించాలి. బంగారం కొనుగోలుకు సంబంధించిన రసీదులు మొదలైనవి కూడా మీ వద్ద ఉండాలి.

### మహిళలు ఎంత బంగారం ఉంచుకోవచ్చు?

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు ఇంట్లో 500 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. పెళ్లికాని మహిళలకు బంగారం ఉంచుకునే పరిమితిని 250 గ్రాములుగా నిర్ణయించారు. అయితే పురుషులు 100 గ్రాముల బంగారాన్ని మాత్రమే ఉంచుకోవడానికి అనుమతి ఉంది.

# శరీరంలో మంట తగ్గించాలంటే.. ఖరీదైన మందులకు బదులుగా ఈ మొక్కతో చెక్!





శరీరంలో మంట ఎక్కువ కాలం కొనసాగితే, అది అనేక అవయవాలను దెబ్బతీస్తుంది. కానీ వాపు చాలా కాలం పాటు కొనసాగితే, అది ప్రమాదకరం కావచ్చు. అల్లోపతిలో వాపు తగ్గించడానికి మందు ఇస్తారు. కానీ బర్డాక్ మొక్కలో కనిపించే ఆర్క్టిజెనిన్ శరీరం నుండి వచ్చే మంటను తగ్గిస్తుంది. ఈ వాదన పతంజలి పరిశోధనలో వెల్లడైంది. శరీరంలో వాపు అనేది ఒక సాధారణ ప్రక్రియ. ఇది గాయం, ఇన్ఫెక్షన్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు ప్రతిస్పందనగా శరీరంలో సంభవిస్తుంది. కానీ వాపు చాలా కాలం పాటు కొనసాగితే, అది ప్రమాదకరం కావచ్చు. దీనివల్ల గుండె జబ్బుల నుండి ఆర్థరైటిస్ వరకు ప్రమాదం ఉంది. అల్లోపతిలో వాపు తగ్గించడానికి మందులు ఇస్తారు. అయితే, వీటి వల్ల అనేక దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. కానీ బర్డాక్ మొక్కలో కనిపించే ఆర్క్టిజెనిన్ శరీరం నుండి వచ్చే మంటను కూడా తగ్గిస్తుందని మీకు తెలుసా..? ఈ మొక్క దేశంలోని అనేక ప్రాంతాలలో సులభంగా కనిపిస్తుంది. ఇది వాపు వల్ల కలిగే ఎలాంటి వ్యాధిని కూడా నియంత్రించగలదు. ఈ సమాచారం పతంజలి మూలికా పరిశోధన విభాగం, పతంజలి పరిశోధన సంస్థ, హరిద్వార్ పరిశోధనలో వెల్లడైంది. పతంజలి పరిశోధన గవిన్ పబ్లిషర్స్ జర్నల్‌లో ప్రచురించడం జరిగింది. ఈ పరిశోధన ప్రధాన పరిశోధకుడు పతంజలికి చెందిన ఆచార్య బాలకృష్ణ. ఆర్క్టిజెనిన్ అనేది అనేక మొక్కలలో, ముఖ్యంగా బర్డాక్ (ఆర్క్టియం లాప్పా)లో కనిపించే సహజ లిగ్నిన్ సమ్మేళనం అని పరిశోధనలో తేలింది. దీంతో పాటు, ఇది సాసురియా ఇన్వోలుక్రటా వంటి మొక్కలలో కూడా కనిపిస్తుంది. ఆర్క్టిజెనిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ వైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో ఉన్న ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించే, శరీరంలో కణాలు వేగంగా పెరగకుండా నిరోధించే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది.

### శరీరానికి వాపు ఎలా ప్రమాదకరం?

శరీరంలో మంట ఎక్కువ కాలం కొనసాగితే, అది ఆర్థరైటిస్, అల్జీమర్స్, పార్కిన్సన్స్, గుండె జబ్బులు, న్యూరో-డీజెనరేటివ్ డిజార్డర్లకు కారణమవుతుంది. ఆర్క్టిజెనిన్ శరీరంలో %చీఖీ-?దీ% ని నిరోధిస్తుందని, తద్వారా వాపు తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ఆర్క్టిజెనిన్ ప్రో-ఇన్ఫ్లమేటరీ సైటోకిన్‌లను కూడా తగ్గిస్తుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది అనేక రకాల ఎంజైమ్‌లను కూడా నియంత్రిస్తుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ తగ్గింపు కీళ్ల నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. న్యూరో-డీజెనరేటివ్ రుగ్మతల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది ప్రారంభ ఫలితం అని పతంజలి పరిశోధన చెబుతోంది. ప్రస్తుతం ఈ పరిశోధన ఎలుకలపై జరిగింది. అటువంటి పరిస్థితిలో, ఆర్క్టిజెనిన్ ప్రయోజనాలకు సంబంధించి పెద్ద ఎత్తున క్లినికల్ ట్రయల్స్ నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆర్క్టిజెనిన్ ఫార్మకోకైనటిక్స్ పై మరింత పరిశోధన అవసరం. దాని భద్రతా ప్రొఫైల్, మానవులపై దాని ప్రభావాల గురించి మరింత తెలుసుకోవాల్సి ఉంది.

# రూ.345తో 60 రోజుల వ్యాలిడిటీ.. ఉత్తమ రీఛార్జ్ ప్లాన్స్..!



మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు.. తక్కువ డబ్బుతో దాదాపు 2 నెలల పాటు ఉండే ప్లాన్ కోసం వెతుకుతుంటే, ఈ ప్రత్యేక జాబితాను చూడండి. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే ప్రతిరోజూ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.

**చౌకైన 60 రోజుల ప్లాన్‌లు**

మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే రోజువారీ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.

**బీఎస్ఎన్ఎల్ రూ.345 ప్లాన్**

రూ.345 ప్లాన్‌లో మీరు పూర్తి 60 రోజుల చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో మీరు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ ప్రతిరోజూ 1%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %వీమీ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.5.75.

**ఎయిర్‌టెల్ రూ.619 ప్లాన్:**

ఎయిర్‌టెల్ ఈ రూ.619 ప్లాన్ 60 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 2.5%+దీ% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో పాటు, 60 రోజుల చెల్లుబాటుతో ఉన్న ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత %వీమీ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది.

**ఎయిర్‌టెల్ రూ.649 ప్లాన్**

ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 56 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు రోజుకు 100 ఉచిత %వీమీ%ల ప్రయోజనం కూడా లభిస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2%+దీ% డేటా ప్రయోజనాన్ని పొందుతారు.

**బీఎస్ఎన్ఎల్ రూ.347 ప్లాన్**

రూ.347 ప్లాన్ కూడా మీకు ఉత్తమ ఎంపిక. ఈ ప్లాన్‌లో మీకు 56 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో మీకు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనం లభిస్తుంది. దీనితో పాటు మీరు ప్రతిరోజూ 2%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %వీమీ% ల ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు

# స్ఫూర్తి, వారి ఆదర్శ బాటలో నడవాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురం, : మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తి, వారి ఆదర్శ బాటలో మనందరం నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ.. శ్రీ అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ లో పుట్టడం అందులోనూ మన తెలుగు వాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమని తెలిపారు. గతంలో నేను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, పార్వతీపురం వివిధ గిరిజన ప్రాంతాలలో పనిచేయడం శ్రీ అల్లూరి సీతారామరాజు తిరిగిన ప్రాంతాలలో సందర్శించడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు 27 సంవత్సరాలు మాత్రమే జీవించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రిటిష్ వారికి విరుద్ధంగా రెండున్నర సంవత్సరాలు బ్రిటిష్ వారు అటవీ ప్రాంతాన్ని దోపిడి చేసి అటవీ సంపదను దోచుకెళ్లే విధంగా చట్టాన్ని రూపొందించుకొని అటవీ సంపదను దోచేసే క్రమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల కు అండగా ఉండి గిరిజనుల హక్కులను సాధించేదుకు కృషి చేశారని, వారు చేసిన విప్లవం స్వాతంత్ర పోరాటానికి కూడా ఒక పెద్ద నాయకుడిగా, విప్లవ వీరుడిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని కొనియాడాడు. మొదటి ప్రపంచ యుద్ధం జరిగే సమయంలో సముద్ర మార్గాన టేకు చెట్లను తీసుకెళ్లేందుకు కష్టంగా ఉన్న తరుణంలో ఎక్కడెక్కడ టేకు చెట్లు, అటవీ సంపదలు ఉన్నాయో ఆ ప్రాంతాలనుగుర్తించి వాటిని యూరప్, పశ్చిమ దేశాలకు రోడ్డు ఇతరత్రా మార్గాలలో తరలించేందుకు బ్రిటిష్ వారి ప్రయత్నంలో భాగంగా మన రాష్ట్రంలో కొన్నిచోట్ల డిపోలలో ఏర్పాటుచేసి మొదటిగా అక్కడ డిపోలకు తరలించేందుకు కొంతమంది అధికారులను నియమించి వారి ద్వారా ఆ డిపోలకు ఎక్కువ మొత్తంలో చెట్లను నరికి తరలించిన అధికారులకు పదోన్నతులు, జీతభత్యాలు పెంచడం తో అధికారులు పోటీపడి గిరి సంపదను దోచుకెళ్లే విధంగా బ్రిటిష్ వారు దోపిడీని మొదలుపెట్టారని, ఆ దోపిడీని అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు లాంటి వీరులు తయారవ్వడం జరిగిందని అన్నారు.గిరిజనులు కొండ ప్రాంతాలలో నివసించే వారిని ,చెట్లు, అడవి సంపదను దైవంగా భావిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు పార్వతీపురం నుండి రంపచోడవరం వరకు నడక దారిలో వారి సహచరులతో కలసి పల్లెలలో, గ్రామసభలను ఏర్పాటు చేసి వారి హక్కుల గురించి వారికి తెలియజేసి చైతన్యవంతులు గా తయారు చేసేందుకు కృషి చేశారని, వారు చేసిన పోరాట ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వాలు గిరిజనులకు వివిధ రకాల పథకాలను ఫలాలను అందిస్తున్నాయిని తెలిపారు.ప్రకృతి లో భాగంగా గిరిజనులు ఉంటారని అటవీ సంపద వారికే చెందే విధంగా చూడాలని ఈరోజు కి కూడా భారతదేశ ప్రభుత్వం ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ నందు గిరిజనులకు అనుకూలంగా రాయడం జరిగిందని ఈరోజుకి కూడా దానిని ప్రభుత్వం అనుసరిస్తున్నదని తెలిపారు. ఇవన్నీ కూడా అల్లూరి సీతారామరాజు చేసిన కృషి ఫలితంగా ప్రభుత్వాల అమలు చేస్తున్నాయని అన్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.మనందరం అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తితో వారి ఆదర్శ బాట నందు నడవాలని వెనుకబడిన కులాల వారికి తమ వంతు సహాయం సహకారం అందించాలని, తద్వారా సమాజంలో వారు మెరుగైన స్థితికి చేరుకునేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏ ఓ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో మాక్ డ్రిల్

## పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



పుట్టపర్తి, : ఉగ్రవాదులు దాడులు చేపడితే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి వారిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై భద్రతపరంగా బుధవారం శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ చేతన్ ఎస్పీ వి.రత్న పుట్టపర్తి విమానాశ్రయంలో జరిగిన ఈ మాక్ డ్రిల్ ను పరివేక్షించారు.డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, ఆర్ఐలు మహేష్, వలి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.విమానాశ్రయంలో ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు, వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏమి చేయాలి రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలి, అనే విషయాలపై స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫైర్, హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలు మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. దాడులుకు పాల్పడితే ఆ సమయంలో ఎలాంటి భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి, వివిఐపి లకు ఎలాంటి రక్షణ కల్పించాలి ప్రమాదం జరిగిన వెంటనే వారిని ఆంబులెన్స్ ద్వారా హాస్పిటల్ కు ఎలా తరలించాలి , బాంబులు అమర్చిన ప్రాంతాన్ని డాగ్స్ స్క్వాడ్ ద్వారా గుర్తించి వాటిని ఎలా డిస్పోజల్ చేయాలి అనే విషయాలపై మార్క్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్ ,సిఐలు, సునీత, సురేష్,ఆర్ ఐ లు, మహేష్,వలి, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐలు లింగన్న, కృష్ణమూర్తి ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు,ప్రదీప్ సింగ్, అన్ని శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టపర్తి విమానాశ్రయం నందు

# పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి

### ఈనెల తొమ్మిదో తేదీన పుట్టపర్తి విమానాశ్రయానికి ముఖ్యమంత్రి రాక

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,: పుట్టపర్తి విమానాశ్రయం నందు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి విమానాశ్రయం నందు ఈనెల తొమ్మిదవ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముందస్తు ఏర్పాట్లపై విమానాశ్రమ నందు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని తెలిపారు, ముఖ్యంగా పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, హెల్త్, అగ్నిమాపక శాఖ, అంబులెన్సులు సిద్ధంగా ఉండాలని తెలిపారు, తొమ్మిదో తేదీ విజయవాడ విమానాశ్రయం నుండి బయలుదేరి ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి 10.50 నిమిషాలకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఉరవకొండ నియోజకవర్గం బయలుదేరి వెళ్తారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రత్న, ఆర్డీవో సువర్ణ, పుట్టపర్తి విమానాశ్రయ అధికారి లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ దెబ్బ రుచి ఎలా ఉంటుందో పాక్ కు చూపించారు

### ఆపరేషన్ సింధూర్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

### దేశంలో ప్రతి ఒక్క పౌరుడి మద్దతు ప్రధాని మోదీకి ఉంది

### అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సైనికులకు మా సెల్యూట్



అనంతపురం : భారత్ దెబ్బ కొడితే ఎలా ఉంటుందో.. ఇప్పుడు పాకిస్తాన్ కు బాగా తెలిసి వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆపరేష్ సింధూర్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఎంతో ఆనందంతో పాటు గర్వంగా కూడా ఉందన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపిందన్నారు. ఎక్కడా పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రమూకల స్థావరాలపైనే గురి పెట్టడం మన దేశ సైనికులకున్న విలువలను ప్రపంచానికి చాటి చెప్పినట్టైందన్నారు. అను నిత్యం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఎంతో మందిని భారత్ మీద ఉసిగొల్పి పాకిస్థాన్ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అందుకే ప్రధాన మంత్రి మోదీ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉగ్రమూకలను ఏరివేసే వరకు భారత సైన్యం విశ్రమించకూడదని దేశం మొత్తం మీ వెంట ఉందన్నారు. ఇందుకోసం ప్రధాన మంత్రి మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఎన్డీయే కూటమి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు దేశ ప్రజలందరి మద్దతు ఉంటుందన్నారు. ఆపరేషన్ సింధూర్ ని విజయవంతమైన నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సెల్యూట్ చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# రైల్వేస్టేషన్‌లో రెండవ విడత పనులు

# జరుగుతున్న డీఆర్ఎంచం ద్రశేఖర్గుప్తా

### -రైల్వేట్రాక్ వద్ద జరుగుతున్న పనులను చూస్తున్న రైల్వే అధికారులు ధర్మవరం రైల్వేస్టేషన్ ను తనిఖీ చేసిన .డీఆర్ఎం



ధర్మవరం,:ధర్మవరం రైల్వేస్టేషన్‌ను బుధవారం గుంతకల్లు రైల్వే డీఆర్ఎం చంద్రశేఖరగుప్తా, సీనియర్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ కుమార్ లు తనిఖీ చేశారు. రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న రెండవ విడత పనులను పరిశీలించి పనుల గురించి రైల్వేఎస్ఎం చల్ల నరసింహనాయుడును అడిగితెలుసుకున్నారు. అనంతరం విశ్రాంత గది, లోకోపైలెట్, గ్రాడ్ల గదులను పరిశీలించారు.అక్కడి నుంచి గుంతకల్లుకు వెళ్లారు.

# రాష్ట్ర ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా రాణిమ్మ



మాచర్ల : రాష్ట్ర ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా రాణిమ్మ రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోల వీరాంజనేయ స్వామి చేతుల మీదగా జ్ఞాపికను,ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్నరు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం జరిగిన అవార్డుల పంపిణీలో పల్నాడు జిల్లా మాచర్లలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారిగా పొంగులూరి రాణిమ్మ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సాంఘిక సంక్షేమశాఖ,గిరిజన సంక్షేమశాఖలు సంయుక్తంగా విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాణిమ్మను రాష్ట్రస్థాయి ప్రతిభ అవార్డుకు ఎంపిక చేసి దుశ్యాలువాతో సన్మానించి,జ్ఞాపికను,ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్,సోషల్ వెల్ఫేర్ కమిషనర్ లావణ్యవేణి, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ సదా భార్గవి,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం సెక్రెటరి గౌతమి తదితర అధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును అందుకున్న పుంగులూరి రాణిమ్మను గురజాల సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారి టి. వెంకట సుజాతకుమారి అభినందించారు.

# అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

### ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 09వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేయనున్నారు. ఈనేపథ్యంలో బుధవారం ఛాయపురం గ్రామ పరిసరాలలో పర్యటించే ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ



పి.జగదీష్, ఐపీఎస్ మరియు ఎస్.ఎస్.జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. హెలిప్యాడ్, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనుల ప్రదేశాలు, సభా వేదిక ప్రదేశాన్ని మరియు చుట్టూ ఉన్న ప్రాంతాన్ని, పార్కింగ్ స్థలాలు వద్ద బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ను వెంటనే సిద్ధం చేయాలని, మార్కింగ్ ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించేందుకు అవసరమైన గదిని ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో గురువారం మధ్యాహ్నంలోగా పనులన్నీ పూర్తి అయి సిద్ధంగా ఉండాలన్నారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుంది, పనులు చేయకముందు ఎలా ఉంటుంది అనేది స్పష్టంగా తెలిసేలా పనులు చేయాలన్నారు. కాలువలో నీరు ఉండరాదని, చాలా వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాట్లను పూర్తిచేయాలని, సభలోకి వివిఐపిలు, ప్రజలు వచ్చిపోయేందుకు అవసరమైన దారులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజావేదిక వద్ద కంప చెట్లను తొలగించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక, తదితర ప్రాంతాలో ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపిఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిఎంఓ కార్యాలయం అధికారులు దినేష్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అధికారులు (ఐ.ఎస్.డబ్ల్యూ.ఓ), ఏఎస్పి రమణమూర్తి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణచౌదరి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2024ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక నాయకుడునల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.

## పులి సత్యనారాయణరెడ్డి.



పీలేరు. : 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటే నెరవేరుస్తున్న గట్స్ ఉన్న నాయకుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అని నేడు వాల్మీకిపురం మండలం గండ బోయినపల్లి గ్రామపంచాయతీ టోల్ ప్లాజా వద్ద ఉన్న ఏపిఐఐసీ భూములకు శంకుస్థాపన చేయడానికి విచ్చేస్తున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వాల్మీకిపురం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు అతిరథ మహారధులు గండబోయిన పల్లిభూమి పూజకి విచ్చేస్తున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం పలకడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయని బృహత్తర కార్యక్రమానికి టిడిపి జనసేన బిజెపి నాయకులుఅధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు ధరణి హోటల్ యజమాని పులి సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. పీలేరు నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న శుభ తరుణం ఆసన్నమైనదని ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులకు మేమున్నామంటూ తెలుగుదేశం ప్రభుత్వం ఉపాధి కల్పిస్తున్న తరుణంలో వారికళ్ళల్లో ఆనందం చూడటానికి పరిశ్రమల భూములకు శంకుస్థాపన చేసి పరిశ్రమల స్థాపించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే తెలుగుదేశం లక్ష్యమని అన్నారు. పులి సత్యనారాయణ రెడ్డి.

# మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి.

### (జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్)



నంద్యాల : స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటిషర్ల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దురాగతాలను తెలుసుకొని వాటిని అరికట్టడానికి అందరినీ ఏకీకృతం చేసి బ్రిటిషర్ల పైకి విప్లవాన్ని ప్రారంభించారన్నారు. ఈ విప్లవ పోరాటంలో ఎందరో విప్లవ యోధులు వారికి చేయుతగా నిలవడంతో బ్రిటిషర్లపై పలు దఫాలుగా దాడి చేశారని తెలిపారు. ఇదే సమయంలో సీతారామరాజు ఆచూకీ కోసం బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలోని గిరిజనులను లెక్కలేని ఇబ్బందులకు గురిచేయడంతో తన వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదని 1924వ సంవత్సరం మే నెల 7వ తేదీన మంప ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సైనికులు బంధించారన్నారు అనంతరం కొయ్యూరు సైనిక శిబిరంలో మేజర్ గుడాల్ వారిని కాల్చి చంపడం జరిగిందన్నారు. 1922 నుండి 1924 వరకు రెండు సంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్రం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను విడిచిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అలుపెరుగని పోరాట స్ఫూర్తిని జీవితంలో అవలంబించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని డిఆర్ఓ సూచించారు

## ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా రక్షించుకోవాలి.

-రైల్వే స్టేషన్లో మాక్ డ్రిల్ చేస్తున్న ఫైర్ సిబ్బంది

-ధర్మవరం రైల్వేస్టేషన్లో మాల్స్



ధర్మవరం : కశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడి తరువాత పాక్ తో పెరుగుతున్న ఉద్రిక్తత కేంద్రానికి సంబంధించిన కేంద్రం ప్రజల భద్రతను సన్నద్ధతను పరీక్షించే మార్క్డ్ బుధవారం ధర్మవరం రైల్వేస్టేషన్లో అధికారులు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆర్డీఓ మహేశ్, తహసీల్దార్నటరాజ్, రైల్వే ఎస్ఎం చల్లా నరసానాయుడు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, జీఆర్పీఎఫ్లు మార్క్డ్లో ఉన్నారు. ఒక వేళ పాకిస్తాన్ మనపై ప్రతి దాడి చేస్తే ఆ సమయంలో ప్రజలు ఎలా స్పందించాలో ఈ మాబ్డ్రిల్స్ ద్వారా అవగాహన కల్పించారు.ప్రమాదాలు సంబవించినప్పుడు ఎలా రక్షించుకోవాలి, ప్రమాదాల బారిన పడితే వైద్యులు ప్రథమ చికిత్సలు తదితర వాటిని మాక్ డ్రిల్స్ ద్వారా చేసి చూపించారు. బుధవారం తెల్లవారు జామున ఆపరేషన్ సింధూరాలు పాకిస్తాన్ పై మనవాళ్లు యుద్ధం చేసి కొందరు ఉగ్రవాదులను హతమార్చి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ రాజు, జిఆర్పి ఎఫ్ సి ఐ అశోక్ కుమార్, బిఆర్ ఓ రవి శేఖర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి పోరాటం...
# తరతరాలకు స్ఫూర్తిదాయకం

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఘనంగా శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు...

జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పోలీసులు



అనంతపురం క్రైంమే : స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పోరాటపటిమను కొనియాడారు. బ్రిటిష్ వారి నిరంకుశ చర్యలు వలన ప్రజలు ఎదుర్కొంటున్న దీనస్థితిగతులను పరిశీలించి ప్రజలను చైతన్య పరిచి విప్లవానికి నాంది పలికాడన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసు లోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు గారు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన త్యాగశీలిని, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఒ రవిరాంనాయక్, ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్ , లక్ష్మీనారాయణ, ఆర్ ఎస్ ఐ మగ్బూల్, ఏఆర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వాస్తవాలను చెక్ చేసుకోకుండా సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ /పోస్టులు పెట్టి ఇబ్బందులు తెచ్చుకోవద్దు

జిల్లా ఎస్పీ పి.జగదీష్




అనంతపురం క్రైం : అలజడులు, విద్వేషపూరితమైన మెసేజ్లను... ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తప్పవు,ఫెహల్గాం ఉగ్రదాడి, అనంతర పరిణామాల నేపథ్యంలో... విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసినా, పోస్ట్ చేసినా... ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తాం.ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తర్వాతే సోషల్ మీడియాలో షేర్ చేయాలి. అలా కాకుండా ఫేక్ న్యూస్/మెసేజీలు, రెచ్చగొట్టే/కించపరిచే వ్యాఖ్యలు, తదితర మెసేజీలు ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది.ప్రతి సామాజిక మాధ్యమాల గ్రూపులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా పోలీసులు, సైబర్ సెల్ పోలీసులతో నిఘా ఉంచామని... తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని కోరారు.

## పాలన చేత కాకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపో: హరీశ్ రావు




పంట దెబ్బతిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుల ఉసూరు పోసుకుంటోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎక్కే విమానం దిగి విమానం తప్ప ఇప్పటికే 43 సార్లు డిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. మంత్రులు గాలిమోటర్ల ప్రయాణాలు తప్ప ఏం లేదని ఎద్దేవా చేశారు. పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలోవర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు రైతు పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారని వాపోయారు. 'రేవంత్ రెడ్డి అప్పులు పుట్టడం లేదని మాట్లాడడం అంటే ముఖ్యమంత్రిగా విఫలమైనట్టే. హైదరాబాద్లో కూర్చొని రోజు అందాల పోటీలపై రివ్యూలు చేస్తున్న రేవంత్ రెడ్డి రైతుల కష్టాలు కనిపించడం లేదా?' అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. అప్పులు తెచ్చి రైతులు పంట పండిస్తే కొనే దిక్కులేకపోయారని.. గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని చెప్పారు. రేవంత్ రెడ్డి చిల్లర మాటలు తగ్గించి వెంటనే సక్రమగా పరిపాలించాలని హితవు పలికారు. కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదని.. ప్రభుత్వం రైతుల నుంచి తరుగు పేరిట 5 కిలోల వడ్లు తొలగిస్తున్నారని ఆరోపించారు.

### భారత సైనికులకు సెల్యూట్..

'లంకలో రావణుడి అరాచకాలను అరికట్టేందుకు రామదండు హనుమంతుడు కదిలిండు.భారత సైన్యానికి హనుమంతుడు ఆత్మస్థైర్యం, బలం ఇవ్వాలి' అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రార్థించారు. అమాయకులైన పర్యాటకుల మీద క్రూరంగా దాడి చేసిన పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు భారత్ గట్టి బుద్ధి చెప్పిందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. మనమందరం భారతీయులం, ఒక్క తాటిపై ఉండాలని పిలుపునిచ్చారు. మనమందరం ఒక్కటై బలాన్ని చాటుదాం.. భారత సైనికులకు సలాం చేద్దామని మాజీ మంత్రి హరీశ్ రావు సూచించారు.

# ప్రభుత్వ బడి పిల్లలు మట్టిలో మాణిక్యాలు

- కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు
- నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతాం
- విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు గుర్తింపే నగదు పురస్కారాలు
- మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మిడి సంధ్యారాణి



విజయవాడ, : విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నా మని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమం మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు ప్రోత్సాహకాలు అందించటం ఇదే తొలిసారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. పేద విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి, మానవవనరు ల శాఖా మంత్రి నారా లోకేశ్ లు పత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, తదిర మౌలిక ఏర్పాట్లు కొరకు రూ. 143 కోట్లు ఖర్చుచేసామ న్నారు. నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతున్నామన్నారు. తద్వారా ఎక్కువ మంది ఐఐటీ, నీట్ తదితర విద్యా సంస్థల్లో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు. ప్రతిభ ఎవరి సొంతం కాదని, సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులా లు, వసతి గృహాల విద్యార్థుల వల్ల ఆయా సంస్థలకు మంచి పేరు వచ్చిందన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాన్ని పునరుద్ధరించేం దుకు చర్యలు తీసుకున్నామ న్నారు. సీనియర్ ఇంటర్ లో 94 శాతం మార్కులు రావడం విద్యార్థుల, అధ్యాపకులు కృషికి నిదర్శనమన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు రెండు నెలలకు ఒకసారి కాస్మోటిక్ కిట్స్, నాణ్యమైన బియ్యంతో భోజనం అందిస్తామన్నారు. గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యుల్ని నియమిస్తామ న్నారు. సంరక్షకులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ హాస్టళ్లలో వసతి కల్పిస్తున్నామన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వచ్చే ఏడాది గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా అధ్యాపకు లు కృషి చేయాలన్నారు. విద్య ఆవశ్యకతను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు గురుకుల విద్యా వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను మంచి పౌరులు గా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత మనందరిపైన ఉందన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని మంత్రి తెలిపారు. గిరిజన సంక్షేమం మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వర్ధంతి రోజున గిరిజన విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 315 మంది పదవ తరగతి, ఇంటర్మీడియెట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్స్ అందించటం జరిగిందన్నారు. ఇందులో 34 మంది మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించామన్నారు. ప్రతిభకు పట్టం కట్టే విధంగా మెరిట్ విద్యార్థులకు నగర పురస్కారం అందించడం జరిగిందన్నారు. మొదటి ప్రైజ్ 20,000 ల నగదు బహుమతి, రెండో ప్రైజ్ రూ. 15,000 ల నగదు బహుమతి, మూడో ప్రైజ్ రూ. 10,000 ల నగదు బహుమతి అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఉత్తమ సేవలు అందించిన సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన 36 మంది ఉద్యోగులు, టీచర్స్ ను మంత్రులు సత్కరించడం జరిగింది. గిరిజన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతిభను చాటుతూ, అత్యుత్తమ ఫలితాలను సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులు, ఆర్థిక సహాయంతో గిరిజన విద్యార్థులు నూతన శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గురుకుల పాఠశాలల స్థాపనకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయనే తొలిసారిగా గురుకుల పాఠశాలల అభివృద్ధికి పునాది వేశారు. గిరిజన పిల్లల భవిష్యత్తును వెలుగులోకి తేవాలన్న సంకల్పంతో ఆయా విద్యా సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గిరిజన విద్యాభివృద్ధికి మరింత ఊతం ఇస్తూ ముందుకు తీసుకెళు_న్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక భవనాల నిర్మాణం, డిజిటల్ విద్యా సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 551 ఆశ్రమ పాఠశాలలు, 1958 గిరిజన ప్రాథమిక పాఠశాలలు, 199 రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2,36,410 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యార్థులకు కాస్మెటిక్స్, బెడ్డింగ్ మెటీరియల్, ప్లేట్, గ్లాస్, స్టేషనరీ లాంటి అన్ని వస్తువులు ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. 1,25,976 మంది విద్యార్థులు పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ పొందుతుండగా, ఈ సంవత్సరానికి ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ కింద రూ. 81.29 కోట్లు, మెయింట్ నెన్స్ ఫీజు కింద రూ. 7.75 కోట్లు విద్యార్థుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల్లో 6,722 మంది, గురుకులాల్లో 3,766 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో 44, గురుకులాల్లో 12 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షకు 4,317 మంది హాజరైతే 3,958 మంది ఉత్తీర్ణత సాధించారని, గురుకులాల్లో ఉత్తీర్ణత శాతం 91% కాగా ఇది రాష్ట్ర సగటు 83% కంటే అధికమన్నారు. ఐఐటీ, నీట్ వంటి అత్యున్నత స్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం 93 మంది విద్యార్థుల్లో 81 మంది ఐఐటీ అడ్వాన్స్ కు అర్హత సాధించగా, 25 మంది ఐఐటీ, 50 మంది నీట్ లలో ప్రవేశం పొందే అవకాశాలున్నా యన్నారు. ఇది మన గిరిజన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందన్నా రు. సాంఘిక సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ ల ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను సన్మానించటం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ వయస్సులో వచ్చిన అవార్డులు జీవితాంతం గుర్తుంటాయన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్, సంచాలకులు లావణ్య వేణి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి జి. గౌతమి, సంచాలకులు ఎస్. భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి... మీ ప్రభుత్వం ఉన్నప్పుడు...
# ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ పై ఎందుకు మౌనం వహించావు?

-ఆర్డీటీ ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఇన్నాళ్లు గుర్తుకు రాలేదా...?

-అప్పుడు మౌనం.... ఇప్పుడు గళం విప్పడం ఎందుకో...?

-నీ రాజకీయ కుట్ర, ప్రజలకు తెలుసులే..?

-గతంలో ఎందుకు స్పందించ లేక పోయారని సూటిగా ప్రశ్న.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్లో రాయలసీమ ప్రాంతంలో 55 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య, విద్య, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు విదేశీ విరాళాల స్వీకరణకు అవసరమైన ఎఫ్సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) పునరుద్ధరణ నిలిపివేయబడింది అన్న విషయం రాష్ట్ర అందరికీ తెలిసిన విషయమే..ఈ నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గత కొన్ని నెలలుగా మౌనంగా ఉంటూ, నేడు బత్తలపల్లి లో ర్యాలీ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని వారు హరీష్ బాబు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీటీకి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తూ, సంస్థకు ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు కదా!!! అయితే, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణ నిలిపివేయబడినప్పుడు ఆయన ఎందుకు స్పందించలేదు? వారు మరోసారి గుర్తు చేశారు. కేతిరెడ్డి పదవీకాలం ఇంకా ఒకటిన్నర సంవత్సరం ఉండగానే ఆర్డీటీకీ ఈ రెన్యువల్ సమస్య వచ్చిన విషయం కేతిరెడ్డికి తెలిసినా... అప్పుడు ఆయన ఎందుకు స్పందించలేదని వారు మండిపడ్డారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఎన్నోసార్లు ఆర్డీటి పట్ల చులకనగా మాట్లాడిన సంగతి కేతిరెడ్డి మరిచిపోయారా ? గుడ్ మార్నింగ్ మీద ఉన్న శ్రద్ధ ఆర్ డి టి సంస్థ పై ఎందుకు ఆ రోజే స్పందించలేదని వారు ప్రశ్నించారు. ప్రజలు ప్రభుత్వ ఇళ్ల మంజూరు గురించి కేతిరెడ్డిని అడుగగా " వాడు.... ఆర్డీటీ వాడు... కట్టించలేదా ? వాడిని... అడిగారా " అని ఆర్డీటీ సంస్థని వాడు, వీడు అని దూషించి ఇప్పుడు వారికి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తే ప్రజలు నమ్మరు అని వారు స్పష్టంగా తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందింది?? ఎంత కబ్జాకు గురిచేసింది?? ప్రజలకు తెలుసునని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఆర్డిటిని దూషిస్తూ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం మీకు తగునా ? అని ప్రశ్నించారు. అప్పట్లో కేతిరెడ్డి మౌనం ఎందుకు మౌనం వహించారు. ఇప్పుడు ఈ ఆకస్మిక ప్రేమ ఆర్డిటిపై ఎందుకు వచ్చింది? ఈ నేపథ్యంలో, కేతిరెడ్డి ఇప్పుడు ఆర్డీటీకి మద్దతుగా మాట్లాడటం రాజకీయ లబ్ధి కోసమేనని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అంశాన్ని గమనించాలని వారు తెలిపారు. ఈ ఆర్ డి టి సంస్థ యొక్క సమస్యను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చించి పరిష్కార దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఆర్డిటికీ ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడు మద్దతుతో పాటు అండదండలుగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఆర్డిటి విషయమై ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చిస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్డిటి సంస్థ ప్రజలందరికీ అని, ఇందుకు ఎన్డీఏ ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హరీష్ బాబు తెలిపారు.

# లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం,: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోనున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయా శాఖల జిల్లా అధికారులతో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమానికి గ్రామస్తులు, కార్యకర్తలు, ఆయకట్టుదారులు, అందరూ కలిసి 3,000 మంది హాజరయ్యేలా చూడాలని, ఇందుకోసం మొబులైజేషన్ చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, అన్నిచోట్ల శుభ్రంగా ఉండాలని, ఎక్కడ ప్లాస్టిక్ పేపర్లు ఉండకుండా చూసుకోవాలని డిపిఓని ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద షామియానా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా వేదిక సభ వద్ద ప్రతి బ్లాక్ లోను ఒక విఆర్ఓ ఉండాలన్నారు. వీఐపీలకు భోజనం ఏర్పాటు, కార్యక్రమానికి హాజరయ్యే అధికారులకు, పోలీసులకు, గ్రామస్తులకు భోజనం ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక గది, సీఎం కార్యదర్శికి ఒక గది ఏర్పాటు చేయాలని, అక్కడ స్నాక్స్, నీళ్లు, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. మెనూ చక్కగా ఉండాలని, అందరికీ మంచి భోజనం అందజేయాలన్నారు. బంగారు కుంటుంభంకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపును పూర్తి చేయాలని, వారికి జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభం గురించి అవగాహన కల్పించాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచ్, ఎంపీడీవోను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కూడా గుర్తించాలన్నారు. వాహనాల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలన్నారు.అనంతరం ఛాయాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పర్యటించి, జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీశారు. గ్రామంలోని మహేశ్వరి, కె.బాలు, బోయ రాఘవ, టి.రంగనాయకులు ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులు, ఆదాయ వనరులు, వృత్తి, భూమి, ఎలాంటి లబ్ధి పొందారు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం కావాలని కోరుకుంటున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో బంగారు కుంటుంభంకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎల్డివోలు లలితబాయి, విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డ్వామా పిడి సలీమ్ భాష, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం!



'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను కార్పొరేట్‌లకు కట్టబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురులేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్నది. గతేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ వెల్లువెత్తుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు?అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడిది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకింత.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికి రక్తపాతం? ఆపరేషన్ కగార్ అంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభద్రతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం.దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అధికా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు అండదండగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి.ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకే వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దాల కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది. ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌బి, మిట్టల్, వేదాంత రిసోర్స్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు కూడా క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేస్తున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకుసాగింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరణే. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది.కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టుల ఏరివేత తర్వాత జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. వర్షపాతానికి మూలాధారం.భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికితే, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి కాలుష్యం గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్పేది సత్యం. మన దేశ నదీజలాల్లో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# ఉగ్రవాదం.. కలిసికట్టుగా ఉంటేనే అంతం



కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని యావత్ ప్రపంచంలోని పౌరులందరూ ఖండించారు. ఆ దాడిలో మరణించిన అమాయక ప్రజలకు అశ్రు నివాళులర్పించారు. అలా చేయని వారిని మనం మనుషులుగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. ఈ ఉగ్రదాడిని దేశ సార్వభౌమత్వం మీద జరిగిన దాడిగా మనం పరిగణించాల్సిన అవసరం ఉన్నది. ఈ దాడులకు ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా కారకులైన ప్రతీ వ్యక్తిని కఠినంగా శిక్షించాలి. శవాలపై పేలాలు ఏరుకునే వ్యక్తులు ప్రతీ చోట ఉంటారు. అట్లాగే ఈ ఉగ్రదాడి నుంచి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న కొందరు దురాశావాదులు ఒక మతం, మరో మతంపై జరిపిన దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఈ దురాశావాదులే ఉగ్రవాదుల పన్నాగంలో చిక్కినట్టుగా అర్థమవుతున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రుల గృహ నిర్బంధం నుంచి నెలల తరబడి ఇంటర్నెట్ సౌకర్యాన్ని నిలిపివేసేదాకా భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కశ్మీర్ నిస్తేజంగా మారింది. ఈ క్రమంలో మొన్న జరిగిన ఎన్నికల తర్వాత కశ్మీర్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. కశ్మీరీల జీవనాధారమైన పర్యాటకరంగం ఇప్పుడిప్పుడే ఆశాజనకంగా మారుతున్నది. ఈ సమయంలో ఉగ్రవాదులు దాడులు చేయడం, ఆ దాడుల్లో పదుల సంఖ్యల్లో ప్రాణాలు పోవడం అత్యంత ఖండనీయం. దీంతో కశ్మీర్ మళ్లీ అగాధంలోకి వెళ్లిపోతుందనడంలో సందేహం లేదు. దాడులు జరిపిన ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్పులు జరిపారని కొందరు చెప్తున్నారు. దేశంలో మతపరమైన అలజడి సృష్టించి, భారతీయ సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలన్నదే ఉగ్రవాదుల పన్నాగం. ఈ కుటిల పన్నాగాన్ని పసిగట్టని కొందరు మేధావులు దేశం మీద దాడి జరిగిందనే విషయాన్ని పలుచన చేస్తున్నారు. కేవలం హిందువులపై జరిగిన దాడులుగానే ప్రచారం చేస్తున్నారు. కానీ, తను తప్పించుకునే అవకాశం ఉన్నప్పటికీ హిందూ బంధువులను కాపాడాలనే ఉద్దేశంతో సయ్యద్ ఆదిల్ హుస్సేన్‌షా అనే ఒక ముస్లిం యువకుడు ఉగ్రవాదిని నిలువరించాడు. ఈ క్రమంలో తను ప్రాణాలను కోల్పోయాడు. కానీ, కొందరు మేధావులు సయ్యద్ దేశభక్తిని, త్యాగాన్ని గుర్తించకపోవడం శోచనీయం. ఈ ఉగ్ర దాడిలో గాయపడిన హిందూ పర్యాటకులను కశ్మీర్ ముస్లింలు తమ భుజాలపై మోసుకెళ్లి కాపాడారు. వారి మానవత్వమూ ఈ మేధావులకు కనిపించడం లేదు.మన దేశంతో సంబంధం లేని ఉగ్రవాది, మతం అడిగి మరీ చంపాడని ఆక్రోశిస్తున్న మేధావులకు మన దేశ పౌరుడు, రైల్వే కానిస్టేబుల్ అయిన చేతన్ సింగ్ ముంబై రైలులో కలియతిరుగుతూ అమాయకులైన తోటి దేశ పౌరులు, ముస్లిం ప్రయాణికులను ఒక్కొక్కరిని కాల్చిచంపిన సంఘటన గుర్తుండే ఉంటుంది. మళ్లీ నేను గుర్తుచేయాల్సిన అవసరం లేదనుకుంటాను. 'జై శ్రీరాం' అనలేదని కొట్టిచంపిన ఉగ్రవాదులు, 'కలిమా' చదువలేదని కాల్చిచంపిన ఉగ్రవాదులు ఒకే రాక్షస సంతతికి చెందినవారుగా మనం గమనించాలి. మతోన్మాదం, మత ఉగ్రవాదంగా మారితే ఎంత ప్రమాదమో%ౌ% తక్కువ కులానికి చెందిన వ్యక్తి గుర్రం ఎక్కినాడని, బుల్లెట్ బండి నడుపుతున్నాడని దాడులు చేస్తూ ప్రాణాలు తీసే కుల ఉగ్రవాదం కూడా దేశ సమగ్రతకు ప్రమాదకరం అన్న విషయాన్ని మనం గుర్తెరగాలి. మత, కుల ఉగ్రవాదులను నేలమట్టం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే 2019 ఫిబ్రవరి 14వ తేదీన వందల కిలోల ఆర్డీఎక్స్‌తో దేశంలోకి చొరబడి 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను చంపినవారిని ఇంతవరకు శిక్షించలేదు. అందుకే ఉగ్రదాడులు జరుగుతున్నాయి. వీళ్లేం చేయలేరనే ధైర్యంతో ఉగ్రవాదులు విర్రవీగిపోతున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఒక సభలో.. 'కేంద్ర ప్రభుత్వ మిలిటరీ అధీనంలో ఉండే సరిహద్దులు దాటుకొని పేలుడు పదార్థాలు, ఆయుధాలు దేశంలోకి ఎట్లా వస్తున్నాయి? ఉగ్రవాదులు దేశంలోకి ఎట్లా చొరబడుతున్నారు? ఉగ్రవాదుల సంభాషణలు, ఇమెయిల్స్‌ను పసిగట్టడంలో టెలి కమ్యూనికేషన్ శాఖ ఎందుకు విఫలమవుతున్నది? ఇది కేంద్ర నిఘా సంస్థల వైఫల్యం కాదా? ప్రధానమంత్రి వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో ఇప్పుడు వైరల్ అవుతుండటం గమనార్హం.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఒక సభలో.. 'కేంద్ర ప్రభుత్వ మిలిటరీ అధీనంలో ఉండే సరిహద్దులు దాటుకొని పేలుడు పదార్థాలు, ఆయుధాలు దేశంలోకి ఎట్లా వస్తున్నాయి? ఉగ్రవాదులు దేశంలోకి ఎట్లా చొరబడుతున్నారు? ఉగ్రవాదుల సంభాషణలు, ఇమెయిల్స్‌ను పసిగట్టడంలో టెలి కమ్యూనికేషన్ శాఖ ఎందుకు విఫలమవుతున్నది? ఇది కేంద్ర నిఘా సంస్థల వైఫల్యం కాదా? ప్రధానమంత్రి వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో ఇప్పుడు వైరల్ అవుతుండటం గమనార్హం. ఈ ప్రశ్నలన్నింటికి సమాధానాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ చెప్పాలని దేశ ప్రజలు కోరుతున్నారు. పెద్ద నోట్లు రద్దుచేస్తే ఉగ్రవాదం నశించిపోతుందన్నారు, దొంగ నోట్లు ముద్రించలేక తీవ్రవాదులు అడుక్కుతింటారని భ్రమలు కల్పించారు. 370 ఆర్టికల్ రద్దు చేస్తే ఉగ్రవాదులు ఆకలితో అలమటించి ఆత్మహత్యలు చేసుకుంటారని, కశ్మీర్‌లో శాంతి నెలకొంటుందన్నారు. అంతేకాదు, ఇక మనం కూడా కశ్మీర్‌లో భూములు కొనుక్కోవచ్చని గోదీ మీడియా చేసిన ప్రచారాలను నమ్మినవారిలో నేనూ ఒకడిని.అగ్నిపథ్ స్కీం పేరిట భద్రతాదళాల కుదింపు, పర్యాటకులకు భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ నిఘా వర్గాలు వైఫల్యం చెందడం వల్లనే ఈ ఉగ్రదాడి జరిగిందనేది జగమెరిగిన సత్యం. కానీ, ఈ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు కొందరు మేధావులు, గోదీ మీడియా మతం రంగు పులుపుతున్నది. బీజేపీయేతర ప్రభుత్వాలేవీ దేశాన్ని కాపాడలేవని, హిందూ మతాన్ని రక్షించేది ఒక బీజేపీనే అని, హిందువులకు రక్షకుడు మోదీ మాత్రమేనని బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారం చేస్తున్నది. కానీ, బీజేపీ నేతృత్వంలో వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే కాందహార్ హైజాక్ జరిగింది. కార్గిల్ చొరబాటు జరిగింది. అమర్‌నాథ్ యాత్రికులపై, అక్షరధాం మందిరంపై దాడులు జరిగాయి. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే పార్లమెంటు మీద దాడులు జరిగాయి. అంతెందుకు, మన మోదీ ప్రధాని అయ్యాకనే పఠాన్‌కోట్, యూరి సైసిక్టర్, పుల్వామా దాడులు జరిగాయి. కానీ, వీటిగురించి ఈ వాట్సాప్ యూనివర్సిటీ ఏ చర్చ చేయదు. బీజేపీయేతర ప్రభుత్వాల చేతకానితనం వల్లనే ఉగ్రదాడులు జరిగాయని చెప్తున్న వాట్సప్ యూనివర్సిటీ, గోదీ మీడియా%ౌ% మరి ధర్మ రక్షకుడైన మోదీ పాలనలో ఉగ్రవాదులు ఎందుకు యథేచ్ఛగా దాడులు చేయగలుగుతున్నారో చెప్పకపోవడం కడు శోచనీయం.మతోన్మాదం, మత ఉగ్రవాదంగా మారితే ఎంత ప్రమాదమో%ౌ% తక్కువ కులానికి చెందిన వ్యక్తి గుర్రం ఎక్కినాడని, బుల్లెట్ బండి నడుపుతున్నాడని దాడులు చేస్తూ ప్రాణాలు తీసే కుల ఉగ్రవాదం కూడా దేశ సమగ్రతకు ప్రమాదకరం అన్న విషయాన్ని మనం గుర్తెరగాలి. మత, కుల ఉగ్రవాదులను నేలమట్టం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.దేశంలో ఒక నేరం జరిగినప్పుడు, ఆ నేరం వల్ల ఎవరు లబ్ధి పొందారనే విషయాన్ని శోధించి వారిని కూడా ఆ నేరంలో భాగం చేయాలి. చట్టం ప్రకారం ఆ ప్రక్రియ అనివార్యం. ఉగ్రదాడుల వల్ల కశ్మీరీలకు కాని, భారత ముస్లిం సమాజానికి కాని జరిగే లాభం ఏమీ లేదు. కశ్మీర్‌ను ఒక సజీవ సమస్యగా ఉంచితే పాకిస్థాన్ రాజకీయ నాయకులకు ఓట్లు పడుతాయి. రాజకీయ లబ్ధి చేకూరుతుంది. భారతీయ సమాజం మతం పేరిట విచ్ఛిన్నమైతే వారికి సంతోషం కలుగుతుంది. ఇలాంటి దుశ్చర్యల వల్ల, మతపరమైన విభజనల వల్ల ఎవరికి లాభం చేకూరుతుందో ఇకనైనా ప్రజలు గమనించాలి. ఉగ్రవాదుల దాడుల్లో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని యావత్ దేశం శోకసంద్రంలో మునిగితే, బీహార్ ఎన్నికలే ప్రధానం అనుకొని ప్రచారం చేసిన ప్రధాని మోదీని ఏమనాలో కూడా ప్రజలే నిర్ణయించాలి. భారత జాతిపిత మహాత్మాగాంధీని చంపిన హంతకుడు నాథూరాం గాడ్సే మొదటి తీవ్రవాది. ఆయన బ్రాహ్మణుడు అయినంత మాత్రాన బ్రాహ్మణ సమాజం మొత్తాన్ని తీవ్రవాదులు అనలేం కదా? ఇందిరా గాంధీని సిక్కు తీవ్రవాదులు హత్యచేసినంత మాత్రాన సిక్కులందరినీ ఖలిస్థానీలు అనలేం కదా? రాజీవ్ గాంధీని తమిళ ఈలం తీవ్రవాదులు చంపినంత మాత్రాన తమిళులందరి మీద ఉగ్రవాద ముద్ర వేయలేం కదా? మణిపూర్‌లో క్రైస్తవులను చంపిన తీవ్రవాదులు హిందువులైనంత మాత్రాన హిందువులందరు ఉగ్రవాదులనడం ఎంత తప్పో, దాయాది దేశ ఉగ్రవాదులు చేసిన దుశ్చర్యలను మొత్తం ముస్లిం సమాజానికి అంటకట్టడం కూడా అంతే తప్పు. అందుకే, విదేశీ ఉగ్రవాదులు చేస్తున్న దుశ్చర్యలకు మన భారతదేశ ముస్లింలను బాధ్యులను చేయడం

# సుమతీ శతకంలో చేరని పద్యాలు

సుమతీశతకం యొక్క తాళపత్ర ప్రతులలో ఉన్న, ముద్రిత సంచికల్లో లేకపోయిన పద్యాలను భట్టు వెంకటరావు ఎంపిక చేసి భావవివరణతో అందించారు. ఈ పద్యాలు 1811లో కరుటూరి అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో లభించాయి, వాటిలో కొన్నింటి చివరి పాదాలు మాత్రమే నష్టపోయినవిగా ఉన్నాయి.ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్థంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి.

ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990%-91, 1930-31, 1870-71, 1810-11, 1750-%51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%-% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి.

ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య.

కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సాముున చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేడో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబు చ్చడం ఎలాంటిదంటే%-% ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం.

కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పునను చీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం.

కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చచ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%-% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం.

కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %-% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.

కం. యెద్దెడు సతివలపెరుగని జడ్డలబడి తిరుగువాడు జాణుండగునా యద్దముదిద్దము దిరిగితె తెద్దెరుగునె పాలతీపి తెలియర సుమతీ! (106) రాత సరిగా లేక చదవడానికి కష్టంగా ఉన్న పద్యాలు పది వరకూ ఈ తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అటువంటి పద్యాలలో ఇది ఒకటి. రాతలో మూడవ పాదంలో అక్షరాలు 'యద్దముడిగటము దిరిగితె' అని ఉన్నాయి. పద్యం భావానికి సరిపోయేట్లుగా మూడో పాదం సవరించి రాయబడింది. సరసత తెలియని వ్యక్తులతో చేసే స్నేహం వలన ఇంట్లోని భార్య పిల్లలకు కష్టమే కలుగుతుంది తప్ప ప్రయోజనం ఉండదని చెప్పడం ఇందులో భావం.

కం. చెపలత లాభము చెరుచును నెపమున పగవారి గూడి నేరము లెంచున్ అపవాదించును నమ్మిక కపటాత్మునితోడి పొందు కాదుర సుమతీ! (91) సుమతీశతకంలోని పద్యాల ముద్ర పూర్తిగా ఉన్న పద్యాలలో ఇది ఒకటి. మూడవ పాదంలో 'ఆపలాచించ్చును నంమ్మిక' అని రాతలో అక్షరాలను బట్టి 'నమ్మకం అతిగా వాదించేలా చేస్తుంది' అన్న భావం గ్రహించి, దానికి దగ్గరగా సరిచేయబడింది.

కం. పగవాడు తనకు జిక్కిన పగచంపుట మేలు చేసి పంపుట ధరలో పగవానికదియె చంపుట తగువానికి అదియె నీతి తథ్యము సుమతీ! (52) శత్రువు నిస్సహాయుడై చిక్కిన తరువాత కూడా అతడిని పగవానిగా చూడడం మానవత్వంతో కూడుకున్న పని కాదని, కరుణించి వదిలి వేయడమే సరైనది అని ఇందులో భావం.

కం. కుటిలాత్ముని నొనగూడకు పటువై సభలోన వెడల బల్కకు మతి దు ర్ఘటమగు కార్యము శాయకు నిటలాక్షుని మీద భక్తి నిల్పుము సుమతీ! (57) కుటిలస్వభావుడైన వ్యక్తితో స్నేహం చేయడం, సభలో అందరి ఎదుట అవసరాన్ని మించిన గొప్పదనపు మాటలను మాట్లాడడం, నలుగురికి హాని చేసే పనులను చేయడం వంటివి తగని పనులని, నిటలాక్షుడైన శివుడిని నిరతం ధ్యానించడం శ్రేయస్సును కలుగజేస్తుందని చెబుతుంది పై పద్యం.

కం. కనరానిది పరతత్వము వినరానిది గురువు నింద, వినికనియైనన్ అనరానిది పరుషత్వము మనరాదవివేకి తోడ మతముర సుమతీ! (73) మనిషి చూపు దైవత్వానికి సంబంధించిన సంగతులను చూడలేదు. అలాగే సత్పురుషుడు గురువును చేసే నిందను వినలేడు. ఒకరిని గురించి చెడుగా విన్నప్పటికీ, చూసినప్పటికీ కూడా పరుషంగా మాట్లాడకూడదు. అలాగే, అవివేకితో స్నేహం ఎక్కువ కాలం కొనసాగించకూడదు అని భావం.

కం. తెరవున యేనుగు పొడగని మొరయించుకు వెర్రిగండు మొరగిన భంగిన్ దొర నల్పుడెరుగ కాడిన సరిసేయగ వలదు వాని సహజము సుమతీ! (74) ఏనుగు దారిలో నడుస్తున్నప్పుడు అల్ప జంతువులు భయంతోనూ, ఆశ్చర్యంతోనూ అనవసరమైన ఆర్భాటం చేసి అభాసుపాలైనట్లుగా, అల్పుడైన వ్యక్తి విజ్ఞత కోల్పోయి మాటాడే మాటలను గురించి ఉత్తముడైన వ్యక్తి పట్టించుకోనవసరం లేదని, ఒకవేళ సరిచేసే ప్రయత్నం చేస్తే, ఆ ప్రయత్నం వలన కూడా ప్రయోజనం ఉండదని భావం.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com